# గ్రామసచివాలయంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

పూలమాలవేసి నివాళులర్పించిన కూటమి నాయకులు



హొళగుంద శివసూర్య న్యూస్ : ఏప్రిల్ 14 :విశ్వవిఖ్యాత భారతరత్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 135 వ జయంతిని గజ్జహళ్లి గ్రామ సచివాలయంలో పురస్కరించుకుని అమర సమరయోధుడు, న్యాయ కోవిదుడు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గారి చిత్రపటానికి కూటమి నాయకులు పూలమాలతో సత్కరించి ఆయన సేవలను స్మరించుకోవడంతోపాటు స్థానిక బస్టాండులోని ఎదురుగానున్న అంబేద్కర్ విగ్రహాన్ని జయంతి సందర్భంగా స్వతంత్ర సమరయోధులు, క్షణక్షణం అడుగడుగున అణచివేతకు గురైన అట్టడుగు, బడుగు బలహీన వర్గాల సమన్యాయ సాధకులు, భారతదేశ తొలి



న్యాయశాఖ మంత్రి బాబాసాహెబ్ భీమ్ రావు అంబేద్కర్ గారి ఆశయాలే స్ఫూర్తిగా నేడు ప్రపంచవ్యాప్తంగా పండగల నిర్వహిస్తున్న జయంతి ఉత్సవాలలో భాగంగా గజ్జెహళ్లి లో అంబేద్కర్ విగ్రహనికి పూలమాలతో సత్కరించిన డీలర్ తాయప్ప. తదనంతరం తాయప్ప మాట్లాడుతూ...బాబాసాహెబ్ గారి ఆశయ సిద్ధాంతాలు నేటికీ ఎన్నటికీ దేశ ప్రజలంత సగౌరవంగా సమైఖ్యంగా ఆచరించదగ్గ ఆచరణలని ఆయన రాజ్యాంగంపు నీడలోనే నేడు దేశమే దాసోహమై అంబేద్కర్ అడుగుజాడల్లో నడయాడుతున్నదని కొనియాడారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రెటరీ నాగరాజు కూటమి నాయకులు, నబి రసూల్, డీలర్ తాయప్ప, ఉమేష్ పూజారి,ఉల్లేష్, శేఖర్, గంటెల రామలింగ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు

అంబేద్కర్ జయంతి సందర్భంగా వ్యాసరచన పోటీలు

ముఖ్యఅతిథిగా టిడిపి మండల ప్రధాన కార్యదర్శి ఈబిజీ గోవింద్ గౌడ్



హొళగుంద శివసూర్య న్యూస్ ఏప్రిల్14 :భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 135వ జయంతి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. అంబేద్కర్ గారి ఆశయాలు, సమానత్వం సామాజిక న్యాయం విద్య ప్రాముఖ్యతపై నాయకులు భావోద్వేగంగా ప్రసంగించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టిడిపి మండల ప్రధాన కార్యదర్శి ఈబిజి గోవింద్ గౌడ్ గారు, టిడిపి యువనాయకుడు రాజేంద్ర గౌడ్ గారు హాజరై ప్రేరణాత్మకంగా మాట్లాడారు.అలాగే ఈ కార్యక్రమంలో వీరాూ నాయకులు ప్రత్యేకంగా వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా ప్రథమ



బహుమతి 5,000/-ను టిడిపి మండల ప్రధాన కార్యదర్శి ఈబిజి గోవింద్ గౌడ్ గారి చేతుల మీదుగా ముల్లా మాయసారా అంజుమ్ గారు అందుకున్నారు.అలాగే టిడిపి మండల కో-కన్వీనర్ జాకీర్ గారు, టిడిపి సీనియర్ నాయకులు యరిస్వామి గారు, టిడిపి మండల మైనారిటీ ప్రెసిడెంట్ ముల్లా మోయిన్ గారు, బగోడి రాము గారు, టిడిపి మైనారిటీ సీనియర్ నాయకులు ముల్లా వాలి గారు, వెంకటేష్, కురువ దర్గన్న గారు, మల్లయ్య, నాగేంద్ర, రామాంజి తదితర కూటమి నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ఈ సందర్భంగా అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. సమాజంలోని ప్రతి వర్గానికి న్యాయం జరిగేలా ఆయన చూపిన మార్గాన్ని అనుసరించాలని నాయకులు పిలుపునిచ్చారు.ఈ వేడుకలు ఐక్యతకు ప్రతీకగా, అంబేద్కర్ ఆశయాలకు ప్రతిబింబంగా నిలిచి ఘన విజయాన్ని సాధించాయి.

# క్షుద్ర పూజల కలకలండ

## హొళగుందలో భయాందోళనలు, నిందితులపై కఠిన చర్యల డిమాండ్

మానసిక క్షోభలో బాధితులు పోలీసులకు ఫిర్యాదు



హొళగుంద శివసూర్య న్యూస్,ఏప్రిల్ 14:హొళగుంద మండల కేంద్రంలో క్షుద్ర పూజల ఘటన స్థానికంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ నెల 3వ తేదీన స్థానిక సాయిబన్న దర్గా వెనుకభాగంలో 23 మంది వ్యక్తుల ఫోటోలు ఉంచి క్షుద్ర పూజలు నిర్వహించిన ఆనవాళ్లు బయటపడటంతో గ్రామంలో భయాందోళనలు నెలకొన్నాయి. ఈ ఘటనపై బాధితులు వెంటనే స్పందించి స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, విషయం వెలుగులోకి రావడంతో గ్రామస్థులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఈ నేపథ్యంలో మంగళవారం బాధితులు పత్రికా సమావేశం నిర్వహించి తమ ఆవేదనను వ్యక్తం చేశారు. తమపై కక్ష సాధింపునకు ఈ విధంగా క్షుద్ర పూజలు నిర్వహించడం దారుణమని, ఈ చర్యలు తమ కుటుంబ సభ్యులపై తీవ్ర మానసిక ప్రభావం చూపుతున్నాయని వారు తెలిపారు. కొంతమంది కుటుంబ సభ్యులు భయంతో, ఆందోళనతో మానసికంగా కృంగిపోతుండగా, మరికొందరు అనారోగ్యానికి గురవుతున్నారని పేర్కొన్నారు.ఈ ఘటనకు బాధ్యులుగా భావిస్తున్న మొహమ్మద్ మరియు వజీర్ అనే వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. గ్రామంలో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా పోలీస్ శాఖ కఠినంగా వ్యవహరించాలని కోరారు. అంతేకాకుండా, గ్రామ శాంతి భద్రతలకు భంగం కలిగించే ఇటువంటి చర్యలకు పాల్పడిన వారిని గ్రామ బహిష్కరణ చేయాలని కూడా డిమాండ్ చేశారు.గ్రామ చరిత్రలో ఇలాంటి సంఘటన ఎప్పుడూ జరగలేదని, ఇది సామాజికంగా కూడా ప్రతికూల ప్రభావం చూపుతోందని బాధితులు తెలిపారు. ప్రజల్లో భయం, అనుమానాలు పెరిగేలా ఈ ఘటన ప్రభావం చూపుతోందని వారు పేర్కొన్నారు.ఈ విషయంపై జిల్లా కలెక్టర్ మరియు ఎస్పీకి త్వరలో అర్జీ రూపంలో వినతి పత్రం అందజేసి న్యాయం కోరనున్నట్లు తెలిపారు. ఇప్పటికే పోలీసులకు ఫిర్యాదు చేసిన నేపథ్యంలో, పూర్తి స్థాయి దర్యాప్తు జరిపి నిందితులను గుర్తించి శిక్షించాలని గ్రామస్తులు కోరుతున్నారు.ఈ పత్రికా సమావేశంలో బాధితులతో పాటు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొని తమ మద్దతును తెలియజేశారు. గ్రామంలో శాంతి భద్రతలు కాపాడాలని, ఇటువంటి సంఘటనలు మళ్లీ చోటుచేసుకోకుండా కట్టడి చేయాలని వారు అధికారులను కోరారు.

# నిస్వార్థ ప్రజా సేవకు నిలువెత్తు సాక్ష్యం డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్....!



నందికొట్కూర్,శివసూర్య, ఏప్రిల్ 14:స్వతంత్ర భారతావని సమద్ధరణ , సర్వ సమానత్వం కోసం తన ప్రణాళికలను రాజ్యాంగంలో పొందుపరిచిన రాజ్యాంగ దిక్సూచి నిస్వార్ధ ప్రజాసేవకు నిలువెత్తు సాక్ష్యం డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ అని నందికొట్కూరు మాల మహానాడు తాలుకా అధ్యక్షుడు పబ్బతి శివప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని స్థానిక భరత్ కాంప్లెక్స్ నందు ఉన్న మాల మహానాడు కార్యాలయం నుండి మిడుతూరు రోడ్డు సమీపంలో గల ఉన్న అంబేద్కర్ విగ్రహం వరకు తాలూకా మాల మహానాడు కమిటీ ఆధ్వర్యంలో డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకల సందర్భంగా భారీగా ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నందికొట్కూరు మాల మహానాడు తాలూకా అధ్యక్షుడు పబ్బతి శివప్రసాద్ మాట్లాడుతూ భారతదేశంలో సామాజిక రాజకీయ ఆర్థిక సాంఘిక సంక్షేమ హక్కుల రక్షణ చట్టంలో ప్రతి పౌరుడికి రాజ్యాంగం ద్వారా హక్కులు కల్పించారన్నారు. మానవ హక్కుల పరిరక్షకుడు సాంఘిక సమాధులపై పోరాడి విజయం సాధించిన ధీరుడు అన్నారు. మూఢచారాల నిచ్చెన మెట్ల కుల వ్యవస్థపై పోరాడి మనుధర్మ శాస్త్రాన్ని కాల్చివేసి , సమ సమాజ స్థాపనకు బౌద్ధ మతం స్వీకరించిన కలియుగ శక పురుషుడు అన్నారు. బోధించు, పోరాడు, సమీకరించు నినాదాలతో దళితుల చైతన్యం తెచ్చి రాజ్యాంగ రచన ద్వారా భారతీయ సమాజానికి స్వేచ్ఛ సమానత్వాలు ప్రసాదించిన మహా మనిషి డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ అని తెలిపారు.సమ సమాజ నిర్మాత...యువతకు స్ఫూర్తి ప్రదాత..దళిత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్ అన్నారు. అనంతరం మాల మహానాడు కార్యాలయంలో అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలకు సహకరించిన దాతలకు పూలమాలవేసి శాలువ కప్పి అంబేద్కర్ చిత్రపటం తో కూడిన జ్ఞాపికను అందజేశారు. అంతేకాక నందికొట్కూరు నియోజవర్గంలో పనిచేస్తున్న పాత్రికేయలకు సైతం మాల మహానాడు కమిటీ ఆధ్వర్యంలో పూలమాలవేసి శాలువా కప్పి జ్ఞాపికను అందజేశారు. అనంతరం మాల మహానాడు ఆధ్వర్యంలో దాదాపు 500 మందికి భోజనం వసతి కల్పించారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు తాలూకా ఉపాధ్యక్షులు నల్లమల్ల పుల్లన్న, నందికొట్కూరు మాల మహానాడు సీనియర్ నాయకులు దామోరాకుల రాజు, మాల మహానాడు సలహాదారుడు సగినేల భక్షాలు, కొత్తపల్లె మాల మహానాడు నాయకులు కదిరి సునీల్, నందికొట్కూరు మాల మహానాడు నాయకులు పాలమర్రి నాగరాజు, అమర్ సొసైటీ అధ్యక్షులు చెరుకు రవికుమార్, మిడుతూరు మాల మహానాడు నాయకులు దావీదు, పాములపాడు మాల మహానాడు నాయకులు కలబండి బాలస్వామి , వామపక్ష నాయకుడు తాటిపాటి అయ్యన్న ప్రాతకోట లాజరేస్, సీనియర్ పాత్రికేయులు నాగన్న, నల్లమల స్వాములు, సగినేల నాగరాజు, పగడం సద్గురుడు, మైలా శేషు , జంబులయ్య మూర్తాటి సుబ్బన్న , శీలం ఆంజనేయులు ,పెరుమాళ్ళ ఉషనాలం, కుమారు తదితరులు పాల్గొన్నారు.

# గజ్జహళ్లిలో ఘనంగా 135వ డాక్టర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన కూటమి నాయకులు



హొళగుంద శివసూర్య న్యూస్ : ఏప్రిల్ 14 :విశ్వవిఖ్యాత భారతరత్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 135 వ జయంతిని గజ్జహళ్లి గ్రామంలో పురస్కరించుకుని అమర సమరయోధుడు, న్యాయ కోవిదుడు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గారి విగ్రహానికి కూటమి నాయకులు పూలమాలతో సత్కరించి ఆయన సేవలను స్మరించుకోవడంతోపాటు స్థానిక బస్టాండులోని ఎదురుగానున్న అంబేద్కర్ విగ్రహాన్ని జయంతి సందర్భంగా స్వతంత్ర సమరయోధులు, క్షణక్షణం అడుగడుగున అణచివేతకు గురైన అట్టడుగు, బడుగు బలహీన వర్గాల సమన్యాయ సాధకులు, భారతదేశ తొలి న్యాయశాఖ మంత్రి బాబాసాహెబ్ భీమ్ రావు అంబేద్కర్ గారి ఆశయాలే స్ఫూర్తిగా నేడు ప్రపంచవ్యాప్తంగా పండగల నిర్వహిస్తున్న జయంతివేడుకలు. ఉత్సవాలలో భాగంగా అంబేద్కర్ విగ్రహ సత్కార వేడుకలు, బాబాసాహెబ్ గారి ఆశయ సిద్ధాంతాలు నేటికీ ఎన్నటికీ దేశ ప్రజలంత సగౌరవంగా సమైఖ్యంగా ఆచరించదగ్గ ఆచరణలని ఆయన రాజ్యాంగంపు నీడలోనే నేడు దేశమే దాసోహమై అంబేద్కర్ అడుగుజాడల్లో నడయాడుతున్నదని కొనియాడారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు మాజీ సర్పంచ్ తనయుడు గిరిమల్ల, మాజీ సర్పంచ్ భీమలింగ,పూజారి రామలింగ, బీజేపీ రామలింగ, జనసేన అరుణ్ భాష,గాదిలింగ,శేషప్ప, బక్షు, రంగప్ప, డీలర్ రఘువేంద్ర,నాగప్ప,తదితరులు పాల్గొన్నారు.

# హాలహర్విలో ఘనంగా అంబేద్కర్ జయంతి



నందవరం,శివసూర్య,ఏప్రిల్ 15:మండల హలహర్వి గ్రామంలో గ్రామ సచివాలయం నందు భారత రాజ్యాంగ నిర్మాత, మహనీయుడు డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 135 జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించి అంబేద్కర్ చిత్రపటానికి పంచాయతీ కార్యదర్శి సుజాత,టిడిపి గ్రామ అధ్యక్షులు ఎర్రన్న,టిడిపి నాయకులు జగన్నాథ్ రెడ్డి,బోయ ఎర్రం నాయుడు,బుడ్డ రంగన్న,కార్పెంటర్ కాజా లు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.గ్రామ సభ నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ బడుగు,బలహీన వర్గాలు,దళితుల సంక్షేమం కోసం పోరాడిన యోధుడని అన్నారు.సమాజంలోని అంటరానితన్నాన్ని నిర్మూలించేందుకు అంబేద్కర్ చేసిన కృషి మరువలేనిదన్నారు. ఆయన రాజ్యాంగం ద్వారా సమాజంలోని అన్ని వర్గాల వారికి సమన్యాయం చేశారని కొనియాడారు.ఆయన స్ఫూర్తితో ప్రతిఒక్కరూ ముందుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు టైలర్ మాబు,బీడీసీ రంగన్న,తదితరులు పాల్గొన్నారు



# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



నందవరం,శివసూర్య,ఏప్రిల్ 14: రాజ్యాంగ నిర్మాతగా భారతీయులగుండెల్లో చిరస్థాయిగా ఎప్పటికి నిలిచిపోయిన మహనీయుడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని నందవరం బిజెపి మండల అధ్యక్షులు రాజశేఖర్ స్వామి,నందవరం బిజెపి కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు హాలహర్వి బోయ భీమయ్య,బిజెపి మండల జనరల్ సెక్రెటరీ గవ్వల నారాయణ లు కొనియాడారు. మండలంలోని హాలహర్వి గ్రామంలో మంగళవారం అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశ ఔన్నత్యాన్ని, ప్రజాస్వామ్య స్ఫూర్తిని విశ్వవాపితం చేసిన మహోన్నత కీర్తి శిఖరం,భారత రాజ్యాంగ రూపకర్త,సమసమాజ స్వాప్నికుడు,బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి,భారత స్వాతంత్ర్య తొలి న్యాయశాఖ మంత్రి,ఆర్థిక వేత్త,రాజకీయ వేత్త న్యాయ వాది, ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత,భారత రత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని కొనియాడారు.భారతదేశ అట్టడుగు వర్గంలో జన్మించి ఎన్ని అవాంతరాలు ఎదురొచ్చినా ఉన్నత చదువులు చదివిన గొప్ప వ్యక్తి అంబేద్కర్ అని అన్నారు.కేంద్రంలోని బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం అంబేద్కర్ రాజ్యాంగాన్ని గౌరవిస్తూ ఆయన ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ బిజెపి నాయకులు అమృత్ కుమార్,కాసిం,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ జయంతి.



గట్టు( శివ సూర్య )భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా ఆ మహనీయునికి ఘన నివాళులు అర్పించిన మాచర్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు.పేద, బడుగు బలహీనవర్గాల శ్రేయస్సు, దేశ అభివృద్ధి కోసం జీవితాన్ని అంకితం చేసిన మహోన్నత వ్యక్తి డాక్టర్ బీఆర్ అంబేద్కర్. సమాజంలో అంటరానితనం నిర్మూలన, వివక్షపై అలుపెరుగని పోరాటం చేశారు. భారత రాజ్యాంగం ద్వారా అన్ని వర్గాల ప్రజలకు సమాన హక్కులు కల్పించిన ఘనత ఆయనకే దక్కుతుంది. భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా దేశానికి వారు అందించిన సేవలను స్మరించుకుందాం.అలాగే మహాత్మ గాంధీ మరియు వాల్మీకి మహర్షి కి పూలమాల వేశారు.ఈ కారక్యక్రమంలో మాచర్ల యం డి అలీ మండల మైనారిటీ అధ్యక్షులు డా.సురేష్ రైతు సంఘం అధ్యక్షుడు సీనియర్ నాయకులు రాజు గౌడ్ శ్రీనివాస్ రెడ్డి ఆనంద్ వార్డ్ మెంబర్ వడ్ల వీరేష్ మాజీ ఉపసర్పంచ్ ఊరుకుందు వడ్ల నర్సింహులు రంగన్న గౌడ్ ఆంజనేయులు నర్సింహులు రవి చంద్రయ్య గద్వాల నాగప్ప భాస్కర్ గుర్మన్బాయ్ తాయప్ప సాకే ముక్కరయ్య తిప్పయ్య రాజారత్నం పల్లె చంద్రయ్య మౌలాలి శాలి మహేష్ బీమేష్ యం డి మహబూబ్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు.



గట్టు (శివ సూర్య )గట్టు మండలం మాచర్ల గ్రామ కేంద్రంలో ఘనంగా అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు. గ్రామ సర్పంచి వజ్రమ్మ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అంబేద్కర్ దేశానికి చేసిన సేవను స్మరించు కున్నారు. అనంతరం డా"బాబా సాహెబ్ అంబేద్కర్ గారి ర్యాలీ మాదిగ వాడ నుంచి మొదలుకొని అంబేత్కర్ చౌరస్తా వరకు డిజె పాటలతో హోరెత్తుస్తు ర్యాలీ కొనసాగింది.మాచర్ల గ్రామ సర్పంచ్ గా"శ్రీమతి. వజ్రమ్మ తిమ్మప్ప మాట్లాడుతూ:-విద్యా వ్యవస్థ పటిష్టం చేయడమే అంబేద్కర్ ప్రధాన ఆశయం దానికోసం అందరం కలిసి కట్టుగా పని చేయలని పిలుపునిచ్చారు.చాలా ఏళ్లుగా అంబేద్కర్ జయంతి వర్ధంతి వేడుకల్లో పాల్గొనడం జరుగుతుంది. కానీ అంబేద్కర్ ఆశయాల కోసం కృషి చేస్తున్నామా లేదా అని మనల్ని మనం ప్రశ్నించుకోవాల్సిన అవసరం ఉంది అన్నారు.ఇప్పుడు ఉన్న సందర్భంలో పేద విద్యార్థుల చదువుకోసం మాచర్ల గ్రామంలో ఇంటిగ్రేడ్ కళాశాల ఏర్పాటు చేసే విషయంలో కృషి చేస్తానని విద్యను పేద విద్యార్థులకు అందించడం కోసం నావంతు కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలోడీసీసీ వైస్ ప్రెసిడెంట్ జి.వరలక్ష్మి వెంకటస్వామి గౌడ్ ఎంపీటీసీ జి.నీలకంఠం ,కండక్టర్ శివప్ప ,యం.రంగనాథ్,మురళీకృష్ణ గౌడ్, ఉప సర్పంచ్ సుదర్శన్ , యూత్ కాంగ్రెస్ అసెంబ్లి వైస్ ప్రెసిడెంట్ మాచర్ల లక్ష్మణ్, బి.లోకేష్,, జై భీమ్ యూత్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శతభిషా నక్షత్రం పురస్కరించుకొని శ్రీ గోదారంగనాథస్వామికి పంచామృతాభిషేకాలు




గద్వాల, శివసూర్య ఏప్రిల్ 14:: అల్లంపూర్ తాలూకా ఐజ మున్సిపాలిటీ ఆరవ వార్డు తుపత్రాల గ్రామంలో శ్రీగోదారంగనాథ వీరాంజనేయ స్వామికి చైత్రమాస బహుళ ద్వాదశి శతభిషా నక్షత్రం పురస్కరించుకొని గోదా రంగనాథ స్వామి విగ్రహాల ఉత్సవాల సందర్భంగా పట్టణ మరియు గ్రామప్రజలందరూ భక్తిశ్రద్ధలతో శ్రీరామ అష్టోత్తర శతనామావళి స్మరించుకొని భక్తిశ్రద్ధలతో భజన కార్యక్రమాలు నిర్వహించి స్వామివారి యొక్క హనుమాన్ చాలీసా విష్ణు సహస్ర నామావళి అష్టోత్తరాలు పల్లకి సేవతో ఊరేగింపుగా భక్తాదులందరూ భక్తి ప్రపత్తులతో కార్యక్రమాలు నిర్వహించి భక్తుల శక్తిఅనుసారం స్వామివారికి మొక్కులు తీర్చుకోవడం జరిగింది. అనంతరం స్వామివారికి కాయ కర్పూరాలు తీర్థప్రసాదాలను సమర్పించుకొని మొక్కులను చెల్లించుకుని అనంతరం ఆలయ అర్చకులు ఆచార్య శ్రీ వైష్ణవం చక్రవర్తి చార్యులు భక్తాదులందరికీ ఆశీర్వచనాలు మంగళా శాసనాలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెంకట్రాములు రమేష్ కౌన్సిలర్ మహేశ్వరివెంకన్న గౌడ్ రఘు శంకర్ పాండు అమర్ చిన్నఆంజనేయులు వీరేష్ గ్రామ ప్రజలు ఆలయ అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టిజన్లుగా గుర్తించే వరకు విశ్రమించం - ములుగు జిల్లా అన్-మ్యాన్డ్ కార్మికుల గర్జన“




వాజేడు ఏప్రిల్ 14 ఆర్టిజన్లుగా గుర్తించాలని ములుగు జిల్లా కేంద్రంలో అన్-మ్యాన్డ్ కార్మికులు చేపట్టిన సమ్మె ఉధృతంగా కొనసాగుతోంది. మంగళవారంకి సమ్మె ఏడో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా జేఏసీ జిల్లా అధ్యక్షులు సాయిబాబు మాట్లాడుతూ.. ఎన్పీడీసీఎల్ పరిధిలో పని చేస్తున్న 1607 మంది కార్మికుల జీవితాలతో ప్రభుత్వం ఆడుకుంటోందని ధ్వజమెత్తారు.2013 నుండి నిరంతరాయంగా సేవలు అందిస్తున్న కార్మికులను, కేవలం ఈపీఎఫ్ లేదనే సాకుతో ఆర్టిజన్లుగా గుర్తించకపోవడం దారుణమని ఆయన అన్నారు. “ఈపీఎఫ్ కట్టాల్సిన బాధ్యత యాజమాన్యానిదే. వారి తప్పుకు కార్మికులు ఎందుకు శిక్ష అనుభవించాలి?“ అని ప్రశ్నించారు. సరైన గుర్తింపు, భద్రత లేకపోవడంతో ఇప్పటివరకు 150 మంది కార్మికులు ప్రాణాలు కోల్పోగా, మరో 50 మంది శాశ్వత అంగవైకల్యానికి గురయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు.తమను వెంటనే ఆర్టిజన్లుగా గుర్తించి, ఏపీ ఎస్ఈబీ రూల్స్ వర్తింపజేయాలని కార్మికులు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వం స్పందించే వరకు పోరాటం ఆపే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో జేఏసీ నేతలు జజ్జరి సాయిబాబు, యాస సురేష్ రెడ్డి, అన్-మ్యాన్డ్ అధ్యక్షులు మాదాటి సురేందర్ రెడ్డి, ఏసుబాబు, డి. రాజు, సురేష్, అశోక్, సంజీవరెడ్డి, సతీష్, సాయి, రమేష్, కరుణాకర్ రెడ్డి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు

### నివాళులర్పించిన బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు



వాజేడు ఏప్రిల్ 14 వెంకటాపురం కేంద్రంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలను బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం అత్యంత ఘనంగా నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద పార్టీ మండల అధ్యక్షులు రాంబాబు ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు.

**బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రాంబాబు మాట్లాడుతూ..**

14 ఏప్రిల్ 1891న జన్మించిన అంబేద్కర్, దేశానికి అందించిన సేవలను కొనియాడారు. భారత రాజ్యాంగ నిర్మాతగా, మొదటి న్యాయశాఖ మంత్రిగా ఆయన చేసిన కృషి అనన్య సామాన్యమని పేర్కొన్నారు.అంబేద్కర్ సందేశం: “నీ కోసం నువ్వు జీవిస్తే నీలోనే ఉండిపోతావు.. అదే సమాజం కోసం జీవిస్తే ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతావు“ అన్న అంబేద్కర్ సూక్తిని ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని పిలుపునిచ్చారు.అభివృద్ధి అంటే భవనాలు కాదు: దేశాభివృద్ధి అంటే కేవలం రంగుల గోడలు, అద్దాల మేడలు కాదని, పౌరుల నైతిక అభివృద్ధియే నిజమైన దేశాభివృద్ధి అని ఆయన చాటిచెప్పారని గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల రథసారథి గంప రాంబాబుతో అధికార ప్రతినిధి దర్ల దామోదర్‌సీనియర్ నాయకులు వేల్పూరి లక్ష్మీనారాయణ, మూడుంబా శ్రీనివాస్‌వి ఆర్ కె పురం సర్పంచ్ శ్రీమతి డి. రమ్య, మాజీ సర్పంచ్ పూనెం శ్రీదేవి, ఉప సర్పంచ్ పూనెం రాజేశ్వరియూత్ ప్రెసిడెంట్ నాని, యువ నాయకులు కిరణ్‌ఉద్యమ నాయకులు నాగేశ్వర్ రెడ్డి, కొప్పుల మల్లయ్య, తోట ప్రశాంత్, కన్నా రెడ్డి, బొల్లే చిన్ని తదితరులు పాల్గొన్నారు.

## మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో అంబేద్కర్ జయంతి వేడుకలను నిర్వహించిన... ఎంపీడీవో సిహెచ్ శ్రీనివాస బాబు




పోలవరం, ఏప్రిల్ 14 పోలవరం మండలం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో సిహెచ్ శ్రీనివాస బాబు ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్135వ జయంతి సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని రూపకల్పన చేసిన అంబేద్కర్ దేశానికే గర్వకారణం అని ఆయన అన్నారు. అంబేద్కర్ మార్గ నిర్దేశాలను యువత ఆదర్శంగా తీసుకుని ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో బొరగం వెంకటలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి లక్ష్మీనారాయణ, సచివాలయ సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బి ఆర్ . అంబేద్కర్ గారి 135వ జయంతి వేడుకలు సేవామందిరంలో ఘనంగా నిర్వహించారు.



పరిగి మండలం ఏప్రిల్ 14,పరిగి మండలం సేవామందిరం పంచాయితీ లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, నాయకులు మరియు స్థానిక ప్రజలు పాల్గొని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడిన వక్తలు కె టీ శ్రీధర్ అంబేద్కర్ గారి సేవలను స్మరించుకుంటూ, భారత రాజ్యాంగ నిర్మాణంలో ఆయన చేసిన కృషిని విశేషంగా కొనియాడారు. అణగారిన వర్గాల హక్కుల కోసం ఆయన చేసిన పోరాటం దేశానికి మార్గదర్శకమని పేర్కొన్నారు.“శిక్షణ పొందండి, సంఘటితమవండి, పోరాడండి” అనే అంబేద్కర్ గారి సందేశం నేటికీ సమాజానికి ప్రేరణగా నిలుస్తుందని వారు అన్నారు.ఈ కార్యక్రమం ద్వారా ఆయన ఆలోచనలు యువతలో చైతన్యం కలిగించి, సమానత్వ సమాజ నిర్మాణానికి దోహదపడాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు.కార్యక్రమం చివరలో పాల్గొన్నవారు అంబేద్కర్ గారి ఆశయాలను ఆచరణలో పెట్టాలని ప్రతిజ్ఞ చేశారు.

## క్రీడాకారుల సన్మానించిన అంబేద్కర్ యువజన సంఘం




మక్తల్ ఏప్రిల్ 14నియోజకవర్గ ప్రతినిధి భారత్ రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతిని (ఏప్రిల్ 14) పురస్కరించుకొని, మక్తల్ అంబేద్కర్ భవనం ఆవరణలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో మక్తల్ పరిసర ప్రాంతాల నుండి విశ్రాంత పీఈటి బి. గోపాలం శిక్షణలో శిక్షణ పొంది, వివిధ క్రీడలలో రాష్ట్ర ,జాతీయస్థాయిలో పాల్గొన్న 58 క్రీడాకారిణులను, క్రీడాకారులను, కోచ్ బి. గోపాలమును అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు కురుమయ్య, బి. కొండయ్య, చైర్మన్ మానస, పి. నరసింహ గౌడ్, చిన్న హనుమంతు, రిటైర్డ్ సీఐ ఎల్. రాములు, జుట్ల శంకర్, జుట్ల నర్సింలు, విభూషణ్, విజయ్ కుమార్ సంఘం సభ్యులు మెమొంటో శాలువా అందజేసి ఘనంగా సన్మానించి అభినందించారు. బి.గోపాలం మాట్లాడుతూ రాష్ట్ర, జాతీయస్థాయి క్రీడాకారులను గుర్తించి అభిమానంతో ఘనంగా సన్మానించి, గౌరవించి ప్రోత్సహించి నందులకు అంబేద్కర్ యువజన సంఘం వారికి ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు.

## రాష్ట్రస్థాయిలో అవార్డును అందుకున్న... -దేవరకద్ర విద్యార్థిని నిత్య




దేవరకద్ర )రాష్ట్రస్థాయిలో దేవరకద్ర విద్యార్థి ఉత్తమ ప్రతిభ కనబరిచి అవార్డును గెలుచుకుంది. దేవరకద్ర పట్టణానికి చెందిన జర్నలిస్టు రమేష్ చారి, మాధురి దంపతుల కూతురు వి.నిత్య మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో సంస్కార్ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్నది. రాష్ట్రస్థాయిలో ఈ అభ్యాస్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో విద్యార్థి నిత్యా ఉత్తమ ప్రతిభను కనబరచి రాష్ట్రస్థాయిలో రెండవ బహుమతిని సాధించింది. మంగళవారం హైదరాబాదులోని భారతీయ విద్యా భవన్ ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమంలో నిత్యా బహుమతిని అందుకుంది. బహుమతి సాధించిన నిత్యాను పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు అభినందించారు.

## “అంబేద్కర్ ఆశయాలతో ముందుకు ఘనంగా 135వ జయంతి వేడుకలు”



పరిగి మండల) కేంద్రంలో వివిధ పార్టీల వారు ఘనంగా డా. బి ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.టీడీపీ మండల కన్వీనర్ ఎస్ ఎన్ గోవింద రెడ్డి మాట్లాడుతూ ఆదర్శప్రాయుడైన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ బలహీన వర్గాల అభ్యున్నతికి చేసిన అపార సేవల కారణంగానే భారతరత్న పురస్కారాన్ని అందుకున్నారు అని అలాంటి మహానుభావుడిని ఒకే జాతికి పరిమితం చేయడం సరికాదని, ఆయనను ఆదర్శంగా తీసుకుని యువత ఉన్నత స్థానాలకు ఎదగాలని పేర్కొన్నారు. మంగళవారం అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా పరిగి మండల కేంద్రంలో ఘనంగా కార్యక్రమాలు నిర్వహించారు. ఇదే సందర్భంలో




శాసనకోట గ్రామంలో జై భీమ్ యువత ఆధ్వర్యంలో అడ్వకేట్ నవీన్, మహేష్, రాజేష్‌ల సహకారంతో అంబేద్కర్ జయంతి వేడుకలను కన్నుల పండుగలా జరిపారు. జ్యోతుల ఉత్సవం నిర్వహించి, అనంతరం కేక్ కట్ చేశారు. కాంట్రాక్టర్ మహేశ్వరరావు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహించారు.ఈ కార్యక్రమాల్లో పలువురు ప్రజా సంఘాల ప్రతినిధులు, అలాగే టిడిపి, వైసిపి, జనసేన, బీజేపీకి చెందిన రాజకీయ నాయకులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి సందర్భంగా ఘన నివాళులు పరిగి జనసేన నాయకుల శ్రద్ధాంజలి



పరిగి మండలం ఏప్రిల్ 14.డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి జయంతి సందర్భంగా మండలంలో ఘనంగా నివాళుల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ మండల కన్వీనర్ సురేష్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఆయనకు శ్రద్ధాంజలి ఘటించారు.ఈ కార్యక్రమంలో మాట్లాడిన నాయకులు డాక్టర్ అంబేద్కర్ గారి సేవలను స్మరించుకున్నారు. సమాజంలో సమానత్వం, న్యాయం, విద్య ప్రాధాన్యత వంటి అంశాలపై ఆయన చేసిన కృషి అపారమని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను అందరూ అనుసరించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల స్థాయి నాయకులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొని అంబేద్కర్ గారికి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమం శాంతియుతంగా, గౌరవప్రదంగా నిర్వహించబడింది.

## చాత్తాద శ్రీ వైష్ణవ ఆధ్వర్యంలో హనుమాన్ చాలీసా పారాయణ



ఐజ, శివసూర్య ఏప్రిల్ 14 : జోగులాంబ గద్వాల్ అలంపూర్ తాలూకా ఐజ మున్సిపాలిటీ ఆరవ వార్డు భరత్ నగర్ కాలనీలో బహుళ ద్వాదశి శతభిషా నక్షత్రం పురస్కరించుకొని ఆచార్య చక్రవర్తి చార్యులు శ్రీ గురు ఓంకార పీఠం కొత్త బస్టాండ్ శ్రీలేఖ కిరాణం నందు హనుమాన్ చాలీసా పారాయణ సీతారామ స్వామిఅష్టోత్తర శతనామావళి పారాయణ నిర్వహించడం జరిగింది. భక్తాదులందరితో హనుమాన్ చాలీసా పారాయణ ను పలుమార్లు ప్రజలందరి చేత పలికించిన అర్చక సంఘం జిల్లా అధ్యక్షులు విశ్వహిందూ పరిషత్ జిల్లా ఆచార్య సంపర్గ్ ప్రముక్ తుపత్రాల చక్రవర్తి చార్యులు ఈ కార్యక్రమంలో వికాస తరంగిణి అధ్యక్షులు వెంకటేశ్వర రెడ్డి కార్తీక్ చిన్న ఆంజనేయులు శంకర్ వీరేష్ తుపత్రాల చక్రవర్తి పట్టణ ప్రజలు భక్తాదులు ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నిరంతరం భగవంతుని నామస్మరణ సకల మానవులకి ఉన్నతి చరమ గమ్యం ఆచార్య




గద్వాల, శివసూర్య ఏప్రిల్ 14: మనం ఎక్కడ నుండి వచ్చాము ఎక్కడికి పోవాలో ఆ మార్గంలో ప్రయాణించడానికి ఇప్పుడే ఇక్కడే నిర్ణయం ఏమని ఎలా తీసుకోవాలి తామరాకు మీద నిలచిన నీటి బొట్టు ఒక్క క్షణం కూడా స్థిరంగా ఉండదు అటు ఇటు కదులుతూ అంతలోనే అదృశ్యమైపోతుంది. అలాగే మానవ జీవితం నీటి బుడగ లాంటిది క్షణికమైనది ఇప్పుడు ఉన్నట్టే ఉంటాం మరు క్షణంలో ఉంటాము లేదో తెలియదు ఎప్పుడో ఒకప్పుడు ఈ ప్రపంచంలో నుండి వీడ్కోలు తీసుకోవాల్సిందే అందుకే ఉన్న సమయంలోనే ఉన్నతంగా ఆలోచిస్తూ ఉన్న స్థానం నుంచి ఉన్నత స్థానానికి ఎదుగుతూ పదిమందికి తోడ్పాటు అందిస్తూ మన సంకల్పాలు నెరవేర్చుకుని దృఢమైన దృక్పథమైన సానుకూలమైన ఆలోచనలతో నిరంతరం భగవాన్ నామస్మరణ చేస్తూ భగవంతుని చేరుకున్నామని శ్రీ గురు ఓంకార పీఠం సభ్యులు అర్చక సంఘం జిల్లా అధ్యక్షులు విశ్వహిందూ పరిషత్ జిల్లా ఆచార్య సంపర్గ్ ప్రముక్ తుపత్రాల చక్రవర్తి చార్యులు ఒక ప్రకటనలో తెలియజేయడం జరిగింది.

## గొప్పమానవతావాది మహోన్నత విద్యావేత్త డా.బి.ఆర్.అంబేద్కర్ జిల్లా అర్చక సంఘం




అలంపూర్, శివసూర్య ఏప్రిల్ 14: భారత రాజ్యాంగ నిర్మాత అట్టడుగు వర్గాల భాగ్య విధాత యావత్ జాతికి నిత్య స్ఫూర్తి ప్రదాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గొప్ప మానవతావాది మహోన్నత విద్యావేత్త మేధావి కార్మికుడు గొప్ప దేశభక్తుడు అంబేద్కర్ అనీ జిల్లా అర్చక సంఘం అధ్యక్షులు చక్రవర్తి చార్యులు తెలియజేయడం జరిగింది. దేశంలో అణగారిన షెడ్యూల్డ్ క్యాస్ట్ షెడ్యూల్ ట్రైబల్ హక్కుల పోరాటంలో ముందుండి వారి హక్కుల కోసం ఎంతో గొప్ప పోరాటం చేసిన మహనీయుడని అంబేద్కర్ గారి ఆశయాలు ఆచరణలో స్ఫూర్తిదాయంతో ప్రతి ఒక్కరూ గుర్తు చేసుకుని వారి అడుగుజాడల్లో నడవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని డాక్టర్ అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా వారికి నివాళులు అర్పించిన జిల్లా అధ్యక్షులు చక్రవర్తి చార్యులు ఈ కార్యక్రమంలో అర్చక సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జనసంద్రంగా మారిన హొళగుంద అంబేద్కర్ జయంతి వేడుకలకు అపూర్వ స్పందన!




(హొళగుంద శివసూర్య న్యూస్ ఏప్రిల్ 14)హొళగుంద మండల కేంద్రం ఈరోజు అక్షరాలా జనసంద్రంగా మారింది. వీహ్రా, మీహ్రా మరియు వివిధ దళిత సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి 135వ జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా, అపూర్వంగా జరిగాయి. మండలంలోని పలు గ్రామాల నుంచి వేలాదిగా ప్రజలు తరలివచ్చి కార్యక్రమాన్ని ఘన విజయవంతం చేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించడం జరిగింది. ర్యాలీ మొత్తం మండలంలో ఉత్సాహభరిత వాతావరణాన్ని సృష్టిస్తూ అంబేద్కర్ నినాదాలతో మార్మోగింది.అదేవిధంగా ప్రపంచ మేధావి భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి 135వ జయంతి సందర్భంగా ఎంఆర్పిఎస్, ఎంఎస్పి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించి, పెద్ద ఎత్తున రక్తదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యువత ఉత్సాహంగా పాల్గొని తమ సామాజిక బాధ్యతను చాటిచెప్పారు.పార్టీలకు అతీతంగా నిర్వహించిన ఈ వేడుకలు దళిత ఐక్యతకు ప్రతీకగా నిలిచాయి. అంబేద్కర్ గారి ఆశయాలు సమానత్వం, సామాజిక న్యాయం, విద్య ప్రాముఖ్యత వంటి అంశాలపై నాయకులు ఘాటుగా ప్రసంగిస్తూ సమాజంలో మార్పు అవసరాన్ని బలంగా చాటి చెప్పారు. వారి మాటలు యువతలో చైతన్యాన్ని రగిలించాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిడిపి మండల ప్రధాన కార్యదర్శి ఈబిజి గోవింద్ గౌడ్ గారు, యువనాయకుడు రాజేంద్ర గౌడ్ గారు హాజరయ్యారు.అలాగే ఎంపీపీ ఈసా గారు, వైసిపి జిల్లా ఉపాధ్యక్షుడు గిరి గారు, వైసిపి మండల కన్వీనర్ షఫీ , ఎంపీటీసీలు శివన్న, మల్లయ్య గారు, కురువ సంఘం అధ్యక్షుడు ధరగన్న గారు, టిడిపి నాయకులు మోయిన్ గారు,



రాముడు గారు, రామాంజి మరియు ఎస్ డి పి ఐ నాయకులు, తదితరులు పాల్గొని అంబేద్కర్ గారి గొప్పతనాన్ని వివరించారు.ఈ కార్యక్రమం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కెంచప్ప గారు, డివిజన్ అధ్యక్షులు వెంకటేష్ గారు, ఎం.ఎస్.పి మండల అధ్యక్షులు దేవప్ప గారు, తాలూకా కో-ఇంచార్జి మల్లికార్జున గారు, జిల్లా కమిటీ సభ్యులు పకీరప్ప గారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎం.ఎస్.పి మండల నాయకులు గోవర్ధన్, వెంకటేష్, పల్లి ఈరన్న, నాగేంద్ర, మల్లయ్య, ఇటిగెహాల్ వీరేష్, శేషగిరి, గోవిందు, కెంచప్ప, నగేష్, రాజు, తిక్కన్న, గిరప్ప, రంగన్న, దావీదు, మంగన్న, కలప్ప, బీమా మరియు గ్రామ కమిటీ సభ్యులు తదితరులు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారుఈ సందర్భంగా అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాలలు సమర్పించి ఘన నివాళు లు అర్పించారు. సమాజంలోని ప్రతి వర్గానికి న్యాయం జరిగేలా ఆయన చూపిన మార్గాన్ని అనుసరించాలని నాయకులు పిలుపునిచ్చారు.మొత్తానికి, హొళగుందలో జరిగిన ఈ అంబేద్కర్ జయంతి వేడుకలు జన సముద్రం మధ్య అద్భుతంగా జరిగి, దళిత ఐక్యతకు, అంబేద్కర్ ఆశయాలకు ప్రతిబింబంగా నిలిచాయి.

## అంబేద్కర్ కి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న ప్రజాసంఘాల నాయకులు.




అల్లూరి జిల్లా చింతపల్లి త్ ఏప్రిల్ 14:-రాజ్యాంగాన్ని కాపాడుకోవడమే ప్రధాన బాధ్యత ప్రైవేటు రంగంలో అణ గారిన వర్గాలకు రిజర్వేషన్ కల్పించడమే అంబేద్కర్ కి ఇచ్చే ఘన నివాళులు ఆదివాసి గిరిజన సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు, బోనంగి చిన్నయ్య పడాల్ అన్నారు, మంగళవారం చింతపల్లి స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఎదురుగా అంబేద్కర్ విగ్రహానికి ప్రజా సంఘాలు ఎస్ఎఫ్ఐ ఆదివాసి గిరిజన సంఘంతో కలిసి 135 వ జయంతి పురస్కరించుకొని నివాళులర్పించారు, అనంతరం మాట్లాడిన చిన్నయ్య పడాల్ ప్రభుత్వ రంగం పాలకుల పుణ్యమా అని పతనమవుతున్న ఈ తరుణంలో ఈ తరుణంలో పెద్ద ఎత్తున ప్రైవేట్ రంగం పెరుగుతుందని దళితులు గిరిజనులు అణగారిన వర్గాల వారికి రిజర్వేషన్లు అందని ద్రాక్ష లాగా మారిందని ఆరోపించారు, విశాఖ స్టీల్ ప్లాంట్ లాంటి పెద్ద ప్రభుత్వ రంగం ప్రైవేటు శక్తులకు ఇవ్వటానికి కేంద్ర ప్రభుత్వం తహతలాడుతుందని అన్నారు, సంవత్సరాల కొద్దిగా పోరాటం కొనసాగుతుందని గుర్తు చేశారు, ఆకాశమే హద్దుగా ప్రభుత్వ రంగం మరణిస్తుందని అన్నారు, సామాజికంగా రాజకీయంగా ఆర్థికంగా దళిత గిరిజనులు ఇంకా సమృద్ధి చెందలేదని మండపడ్డారు ఇటువంటి పరిస్థితుల్లో కేంద్రంలో పరిపాలిస్తున్న బిజెపి రాజ్యాంగాన్ని ఒకటి ఒకటి ధ్వంసం చేస్తుందని అణగారిన వర్గాల వారు ఒక తాటి పైన కు వచ్చి రాజ్యాంగాన్ని రక్షించుకోవడమే పెద్ద పోరాటంగా ముందుకు సాగాలని అన్నారు, గిరిజన ప్రాంతంలో ఐదవ షెడ్యూల్ భూభాగమంతా ఆదివాసి గిరిజనదేనని పెస గ్రామసభ గిరిజన సలహా మండలి, ఆమోదంతో రాష్ట్ర గవర్నర్ రాష్ట్రపతికి తప్ప రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రధాన మంత్రులకి గిరిజన చట్టాలు పై ఏ రకమైన అధికారం లేదని రాజ్యాంగం సూచిస్తున్నప్పటికీ, జీవో నెంబర్ 3 సుప్రీంకోర్టు రద్దు చేయటాన్ని తప్పు పట్టారు గిరిజన ప్రాంతంలో 100% రిజర్వేషన్ కల్పించవలసిందేనని, 275 జీవో ప్రతి చేసి దాని స్థానంలో జీవో నెంబర్ త్రీ ని తీసుకొచ్చారని ఇప్పుడు జీవో నెంబర్ త్రీ ని కూడా రద్దుచేసి గిరిజనులకు తీవ్ర అన్యాయం చేశారని, గిరిజన ప్రాంతంలో గిరిజనులు తప్ప ఎవరికి ఉద్యోగాలు ఇస్తారని ప్రశ్నించారు, గిరిజన ప్రత్యేక డీఎస్సీ ద్వారానే చదువుకున్న గిరిజన నిరుద్యోగులకు ఉపాధ్యాయ ఉద్యోగాలు లభిస్తాయని సూచించారు, ఒకటి బై 70 చట్టం నిర్వీర్యం అవుతుందని చట్టాలు కాపాడవలసిన అధికారులు చోద్యం చూస్తున్నారని మండిపడ్డారు, గిరిజన చట్టాలు హక్కులు రాజ్యాంగం రక్షణ కోసం బలమైన పోరాటాలు చేయవలసి ఉంటుందని అన్నారు, ఈ కార్యక్రమంలో ఆదివాసి గిరిజన సంఘం మండల ప్రధాన కార్యదర్శి, సాగిన చిరంజీవి, ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి, పాంగి జీవన్ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## 10 కుటుంబాలు వైసీపీ నుండి టిడిపిలో చేరికలు

---మండల కన్వీనర్ కృష్ణమూర్తి



అమరాపురం ఏప్రిల్ 14: మండల పరిధిలోని శివరం గ్రామపంచాయతీకి చెందిన వైకాపా నాయకులు మండల కన్వీనర్ కృష్ణమూర్తి, మండల ప్రధాన కార్యదర్శి నాగరాజు మరియు కేశివరం పంచాయతీ అధ్యక్షుడు చిక్కన్న ఆధ్వర్యంలో గుండుమల తిప్పే స్వామి అధ్యక్షతన 10 కుటుంబాలు తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వారు తెలిపిన వివరాల మేరకు వైకాపా పార్టీ నుండి వీడిన వారిలో మాజీ డీలర్ ముద్దన్న, మాజీ సర్పంచ్ తిమ్మన్న, మాజీ ఫీల్డ్ అసిస్టెంట్ వీరభద్రప్ప, చంద్రప్ప, హర్షవర్ధన్, ముదిరప్ప, ఉమేష్ ఉన్నట్లు వారు తెలియజేశారు. అనంతరం వారు పార్టీ ఆదేశాల మేరకు పార్టీ సిద్ధాంతాలను ఉద్దేశాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ అభివృద్ధికి పార్టీ కార్యక్రమాలను తూచా తప్పకుండా పాటించి పార్టీ కోసం పని చేస్తామని పార్టీలో చేరిన వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీచర్ గోవిందప్ప, అశ్వత్, డీలర్ రమేష్, వీరముద్దన్న, టీచర్ మాలింగప్ప, మంజునాథ, ముకుంద, సిద్దేశ్, నాగేంద్రప్ప, లింగరాజు పాల్గొన్నారు.

## వాకాడులో మిన్నంటిన అంబేద్కర్ జయంతి వేడుకలు..!

పూలమాలవేసి ఘనంగా స్మరించుకున్న దువ్వూరు మధుసూదన్ రెడ్డి



వాకాడు/ ఏప్రిల్ 14భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా వాకాడులో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని వాకాడు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దువ్వూరు మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం విశేషంగా నిలిచింది. ఈ సందర్భంగా అంబేద్కర్



విగ్రహానికి దువ్వూరు మధుసూదన్ రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ అంబేద్కర్ సమానత్వం, సామాజిక న్యాయం కోసం చేసిన కృషి ప్రతి ఒక్కరికీ మార్గదర్శకమని తెలిపారు. ఆయన ఆశయాలను కొనసాగించడం ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకుడు విజయ్ శేఖర్ రెడ్డి సహా పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న వారితో కలిసి దువ్వూరు మధుసూదన్ రెడ్డి కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచుతూ వేడుకలను ఆనందంగా జరిపారు. అంబేద్కర్ చూపిన మార్గంలో నడుస్తూ సమాజ అభివృద్ధికి కృషి చేయాలని దువ్వూరు మధుసూదన్ రెడ్డి పిలుపునిచ్చారు.

## శాంతిభద్రతలకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు: కొండాపురం సి.ఐ రాజా

ఫ్యాక్షన్ ప్రభావిత టి.కోడూరులో రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్

నేరాలకు పాల్పడితే జిల్లా బహిష్కరణ, పీడీ యాక్ట్ తప్పదు

గంజాయి, సైబర్ నేరాలపై గ్రామస్తులకు అవగాహన



కొండాపురం (వై.ఎస్.ఆర్ కడప జిల్లా) ఏప్రిల్ 14 :ప్రశాంతంగా ఉన్న గ్రామాల్లో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కొండాపురం సి.ఐ రాజా హెచ్చరించారు. జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు, మంగళవారం సాయంత్రం తాళ్ల ప్రొద్దుటూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని ఫ్యాక్షన్ ప్రభావిత గ్రామమైన టి.కోడూరులో పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రౌడీ షీటర్లు, ట్రబుల్ మాంగర్లు మరియు గ్రామంలోని ఇరు వర్గాల వారికి సి.ఐ కౌన్సిలింగ్ నిర్వహించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిని వదిలిపెట్టే ప్రసక్తి లేదని సి.ఐ స్పష్టం చేశారు. పదే పదే నేరాలకు పాల్పడితే జిల్లా బహిష్కరణ చేయడమే కాకుండా, పీడీ యాక్ట్ ప్రయోగిస్తామని



హెచ్చరించారు. ముఖ్యంగా మహిళలపై నేరాలకు పాల్పడే వారిపై కఠినంగా వ్యవహరిస్తామని వార్నింగ్ ఇచ్చారు. యువత గంజాయి, ఇతర మత్తు పదార్థాల జోలికి వెళ్లి జీవితాలను నాశనం చేసుకోవద్దని, అటువంటి పనులకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని పేర్కొన్నారు. అలాగే, ప్రస్తుత కాలంలో పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల గ్రామస్తులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గ్రామంలో ఏదైనా సమస్య ఉంటే నేరుగా పోలీసుల దృష్టికి తీసుకురావాలని, గొడవలకు వెళ్లకూడదని సి.ఐ సూచించారు. ఎవరైనా అనుమానిత వ్యక్తులు కనిపిస్తే వెంటనే సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాళ్ల ప్రొద్దుటూరు ఎస్.ఐ మంజునాథ్ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## 18 వ డివిజన్ లో రోడ్ సేఫ్టీ పై అవగాహన

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజులు భాగంగా తెలంగాణ రాష్ట్ర డిజిపి ఆదేశాల మేరకు నల్లగొండ పట్టణంలోని 18వ డివిజన్ నందు నల్లగొండ టూ టౌన్ ఆధ్వర్యంలో రోడ్ సేఫ్టీ అవగాహన కార్యక్రమం 18వ డివిజన్ కార్పొరేటర్ ఆలకుంట్ల. ఝాన్సీరాణి నాగరత్నం రాజు అధ్యక్షతన మరియు టూ టౌన్ ఎస్ఐ మానస ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఇట్టి సందర్భంగా మద్యం సేవించి వాహనం నడపకూడదని ,మైనర్లకు తల్లిదండ్రులు వాహనాలు ఇవ్వకూడదని ,హెల్మెట్లు ధరించాలని సెల్ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయకూడదని డివిజన్ ప్రజలకు 18వ డివిజన్ ఆలకుంట్ల ఝాన్సీ రాణి నాగరత్నం రాజు తెలిపారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ పిఏసిఎస్ చైర్మన్ ఆలకుంట్ల నాగరత్నం రాజు, 2 టౌన్ హెడ్ కానిస్టేబుల్ నాగేశ్వరరావు 18వ డివిజన్ ఆఫీసర సాయికిరణ్, డివిజన్ పెద్దలు, యువకులు , అంగన్వాడీ టీచర్లు డివిజన్ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయడం జరిగింది జరిగింది.

## ఇంటర్ ఫలితాలలో "ఆల్ఫా" ఆల్ టైం రికార్డ్

.ఇంటర్మీడియట్ విద్యా వ్యవస్థలో గత 34 సం॥రాలుగా నల్లగొండ జిల్లాలో తిరుగులేని విజయభేరి మ్రోగిస్తూ, నేడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఫలితాలలో ఆల్ఫా కళాశాల అగ్రస్థానాన్ని ఆక్రమించుకొని జిల్లాలోనే నెం. 1 కళాశాలగా నిలిచింది అని బాదిని రవికుమార్, ప్రిన్సిపాల్ తెలియజేసారు. ఎం ఇ సి, హెచ్ హి సి ,సిఇసి ,ఎంపీసీ, బైపిసి,గ్రూపులలో స్టేట్ ర్యాంకులు సాధించిన ఘనత ఆల్ఫాకే దక్కింది. మిగతా గ్రూపులలో ( ఎం ఎల్ టి, ఎం పి హెచ్ డబ్ల్యు ఎల్ ఎం అండ్ డిటి, సి ఎస్) కూడా స్టేట్ ర్యాంక్ సాధించి, రాష్ట్రంలోనే ఆల్ఫాను అగ్రగామిగా నిలిపారు. కార్పొరేట్ కళాశాలల చేత సైతం సాధ్యం కాని ఫలితాలను గ్రామీణ ప్రాంత విద్యార్థులతో సుసాధ్యం చేసి నిరూపించిన ఏకైక కళాశాల ఆల్ఫాజూనియర్ కళాశాల అన్నారు. ఇంటర్మీడియట్ విద్యతో పాటు వివిధ పోటీ పరీక్షలలో సైతం రాణించగలిగే విధంగా విద్యార్థులను సుశక్తులను చేసే సామర్థ్యం ఆల్ఫా విద్యా సంస్థలకే ఉందన్నారు నేటి ఇంటర్మీడియట్ ఫలితాలలో అన్ని గ్రూపులలో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థిని, విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ అధ్యాపక బృందం అభినందించారు. ఈ అభినందన కార్యక్రమంలో అధ్యాపకులు శ్రీనివాస్, ప్రేమ్ సాగర్, శేఖర్ రెడ్డి, లింగస్వామి, యస్.యాదగిరిరాజు, శివనాగప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం మైనార్టీ 20 శాతం సబ్ ప్లాన్ నిధులను వెంటనే అమలు చేయాలి

మైనార్టీ హక్కుల ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు షేక్ యూసుఫ్

ఆర్థికంగా వెనుకబడిన ముస్లిం మైనార్టీలకు విద్యా ఉపాధి రాజకీయాల్లో 12 శాతం రిజర్వేషన్ అమలు చేయాలి మైనార్టీ హక్కుల వ్యవస్థాపక అధ్యక్షులు షేక్ యూసుఫ్ అన్నారు. నల్గొండ పట్టణ కేంద్రంలోని ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో 80 శాతం ముస్లిం మైనార్టీ కుటుంబాలు కటికదారిద్యాన్ని అనుభవిస్తున్నారు సాధారణంగా జీవన అవసరాలకు తీర్చి ఆదాయ వనరులు ఉపాధి మార్గాలు లేక బతుకు భారమై అర్ధాంతరంగా చాలిస్తున్నారు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానము లేకపోవడంతో 80 శాతం యువకులు తమ విలువైన జీవితాన్ని కోల్పోతున్నారు ముస్లిం మైనార్టీ జీవితాల్లో వెలుగులు నింపేందుకు తక్షణం ప్రభుత్వపరంగా చర్యలు చేపట్టాలని కోరుచున్నాము 20వేల కోట్ల సబ్ ప్లాన్ నిధులను వెంటనే ఈ ఆర్థిక సంవత్సరంలో అమలు చేయాలి ప్రస్తుతం మిగిలిన ఉన్న వక్ఫ్ బోర్డు భూములు నిరుపేద ముస్లిం మైనార్టీలకు ప్రభుత్వం పంపిణీ చేసి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించాలి ఎస్సీ ఎస్టీ మైనార్టీ చట్టం అమలు చేయాలి ప్రైవేట్ విద్యాసంస్థలు ఆర్థికంగా వెనుకబడిన ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థులకు ఉచితంగా సీటు లేదా ఫీజుల్లో 50 శాతం రాయితీ కల్పించాలని అందుకు సంబంధించిన ప్రభుత్వం వెంటనే జీవోను తీసుకురావాలని అన్నారు ఆర్థికంగా వెనుకబడిన ముస్లిం మైనారిటీ యువతకు బ్యాంకు సంబంధం లేకుండా వంద శాతం సబ్సిడీ రుణాలు ఇవ్వాలని ముస్లిం మైనార్టీ హక్కుల ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు షేక్ యూసుఫ్ అన్నారు ముస్లిం మైనారిటీ నిరుద్యోగ యువతకు 5000 రూపాయలు నిరుద్యోగ భృతి కల్పించాలని కోరారు.

## ఆర్టీసీ నిర్మల్ బస్టాండ్ లో అంబేద్కర్ జయంతి..

నిర్మల్ ఆర్టీసీ బస్టాండ్ లో ఈ రోజు డా!! బాబా సాహెబ్ అంబెద్కర్ 135 వ జయంతిని డిపోమేనేజర్ కే పండరి ఘనంగా నిర్వహించారు. భారత రాజ్యాంగ నిర్మాత డా!! బాబా సాహెబ్ అంబెద్కర్ సామజిక సంస్కర్తగా ఆయన చేసిన సేవలను వివరిస్తూ అణగారిన వర్గాల హక్కుల కొరకు పొరాడిన వ్యక్తి అని ఘనంగా ఖీఱఅఎఱఅస్త్రం అర్పించారు. కార్యక్రమములో అసిస్టెంట్ ఇంజనీర్ ( ఎమ్ )నవీన్ కుమార్ ,ఆఫీస్ సూపరిండెంట్ సంతోష్ కుమార్, స్టేషన్ మేనేజర్ వి.జి.రెడ్డి, టి. ఐ.త్రి నిర్మల ఉద్యోగులు పాల్గొన్నారు.

## పట్టణం - పోస్ట్ ఆఫీస్ వద్ద మెయిన్ రోడ్ - భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ భీ. ఆర్ అంబేద్కర్ గారి జయంతి

:పట్టణం - పోస్ట్ ఆఫీస్ వద్ద మెయిన్ రోడ్ - భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ భీ. ఆర్ అంబేద్కర్ గారి జయంతి సందర్భంగా ఆ మహనీయుడు విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించిన.... సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీమతి డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ , రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ .. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి మున్సిపల్ కమిషనర్, సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ రిహానా బేగం కమలపాషా, మున్సిపల్ వైస్ చైర్మన్ బొంతు సుమలత వేణు,సత్తుపల్లి

## బాబాసాహెబ్ ఆశయ సాధనే లక్ష్యం కావాలి : మంత్రి పొంగులేటి

కల్లూరు:కల్లూరు : భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయ సాధనే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని కల్లూరు మండల కేంద్రంలోని మెయిన్ సెంటర్లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి ఆయన పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. సమాజంలోని అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం అంబేద్కర్ చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. రాజ్యాంగం కల్పించిన హక్కుల ద్వారానే నేడు అణగారిన వర్గాలకు న్యాయం జరుగుతోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ , జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, రాజకీయ నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## అంబేద్కర్ కీర్తి అజరామరం.. అంబేద్కర్ స్ఫూర్తి చిరస్మరణీయం!

తల్లాడ::డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాల్లో భాగంగా తల్లాడ మండలం మల్లవరం గ్రామపంచాయతీ కార్యాలయంలో జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి ఈ ఉత్సవాలను గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ గుర్రం యశోద ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది అనంతరం వారు మాట్లాడుతూ అణగారినవర్గాల అభ్యున్నతికి అహర్నిశలు శ్రమించిన మహనీయులు . పీడిత ప్రజల పక్షాన పోరాడిన విశ్వమానవుడు.సబ్బండ వర్గాల ప్రజలకు హక్కులు పంచిన సమ సమాజ స్వాప్నికుడు .భారత రాజ్యాంగానికి రూపకల్పన చేసిన మహా మేధావి అంబేద్కర్.ఆర్టికల్ 3 ద్వారా తెలంగాణ ప్రజల స్వరాష్ట్ర ఆకాంక్షను నెరవేరేలా చేసిన దార్శనికుడు అని పేర్కొన్నారు అంబేద్కర్ గారి బోధనలను, ఆశయాలను, విలువలను భావితరాలకు అందించేలా.. కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. కులం పునాదుల మీద ఒక జాతిని గాని నీతిని గాని నిర్వహించలేమని స్వతంత్ర భారతావని ప్రజాస్వామ్య పునాదులపై సాంఘిక ఆర్థిక రాజకీయ స్వేచ్ఛలను ప్రసాదించిన మహనీయుడు అతిపెద్ద ప్రజాస్వామ్య దేశానికి అత్యంత గొప్ప రాజ్యాంగాన్ని అందించిన చిరస్మరణీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అనివారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి సిద్ధిక్ మియా కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు భూక్య అంజయ్య గ్రామపంచాయతీ సిబ్బంది డి వెంకటేశ్వర్లు పి పుల్లయ్య నరసరావు అశోక్ రవి సత్యం వెంకయ్య మీడియా కోఆర్డినేటర్ దొనకొండ ఉపేందర్ రావ్ తదితరులు పాల్గొన్నారు.

## అప్పుల బాధతో కౌలు రైతు మృతి




( మెదక్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 14.. మంగళవారం)మసాయిపేట్ మండల పరిదిలోని చెట్ల తిమ్మాయపల్లి గ్రామానికి చెందిన పొన్న సాయిబాబా (35) తనకు ఒక ఎకరా వ్యవసాయం భూమి ఉండగా,మరో రెండు ఎకరాలు కౌలుకు తీసుకొని అందులో వరి వేయాగ , అందులో గల బోర్లు నీళ్లు పోయ్యక వేసిన వరి ఎండి పోవడం తో తన వ్యవసాయానికి అయినా అప్పులు ఎలా తీర్చాలని మనస్థాపము చెంది, తన వ్యవసాయ పొలం వద్ద గల చింత చెట్టుకు చీరతో ఉరి వేసుకుని చనిపోయడు,ఇట్టి విషయములో మృతుని భార్య పొన్నా వెంకటమ్మ (అలియాస్ లక్ష్మి ) ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు చేగుంట ఎస్సై చైతన్య కుమార్తె తెలిపారు, మృతునికి ఇద్దరు కుమారులు ఒక కూతురు ఉన్నట్లు తెలిపారు.

## డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 135వ జయంతిఘనంగా వేడికలు





కౌతాళం మండలంఏప్రిల్ 14.అంబేద్కర్ భారత ప్రజాస్వామ్యానికి, సామాజిక సమానత్వానికి పునాదులు వేసిన మహనీయుడు.అని జిల్లా ఉపాధ్యక్షులు చూడి ఉలిగయ్య అన్నారు.అంటరానితనం,కుల వివక్షపై జీవితాంతం పోరాడారు.అని మండల అధ్యక్షులు సురేష్ నాయుడు మరియు సింగిల్ విండో అధ్యక్షులు వెంకటపతిరాజు.అన్నారు కౌతాళం,హాల్వి మరియు ఎరిగేరి గ్రామాల నందు 135వ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఘనంగా వే డు క లు . జ ర ు వ ు క ు న్నా ర ు భారత రాజ్యాంగ నిర్మాత,ఆర్థిక అపారమేధవి మరియు అణుగారిన వర్గాల ఆశాజ్యోతి డా"భీమ్ రావ్ రామ్ జీ అంబేద్కర్ జయంతి వేడుకలు కౌతాళం నందు ఆయా గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు ఉలిగయ్య యువ నాయకులు సురేష్ నాయుడు కౌతాళం నందు, ఎరిగేరి, హాల్వి గ్రామాల నందు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఆయన సూచించిన ఆశయాలు అనుగుణంగా మనమందరం ఆశయల సాధనకై కృషి చెయ్యాలని,ఆర్థిక శాస్త్రంలో డాక్టరేట్ పొందిన తొలి భారతీయుల్లో ఆయన ఒకరని,కార్మికుల పని గంటలను రోజుకు 14 గంటల నుంచి 8 గంటలకు తగ్గించడంలో అంబేద్కర్ కీలక పాత్ర పోషించారని స్వతంత్ర భారతదేశపు మొదటి న్యాయశాఖ మంత్రిగా పనిచేసిన అంబేద్కర్ భారత రాజ్యాంగ రూపకల్పనలో కీలక పాత్ర పోషించారని అయన మరణించిన అనంతరం ఈ సేవలను గుర్తించి దేశ అత్యుత్తమ బహుమతి భారతరత్న అందచేశారు.ఆయన ఆలోచనలు భారత ప్రజాస్వామ్యానికి బలమైన పునాది అయ్యాయని ఈ సందర్భంగా తెలియజేసారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సౌద్రి బసవరాజు కురువ వీరేష్,యువ నాయకులు సతీష్ నాయుడు రామలింగ కాత్రికి చంద్ర,పట్టణ అధ్యక్షులు రాజానందు,జనసేన మండల నాయకులు రామాంజినేయులు, బిజెపి నాయకులు విజయ్,ముకన్న,గిరి,నభీ, ముకేశ్,రేవన్న,శుభన్,గొట్టయ్య,మద్రిస్వామి,బసవరాజు,సిద్దన్న గౌడ్,వీరేష్,రమేష్,మహాదేవ, అయ్యప్ప,కురువ నగేష్,లక్కే గోవిందు,వెనప్ప,భరత్ మొదలగు వారు పాల్గొనడం జరిగినది,.

## రుద్రం కోట గ్రామపంచాయతీ కార్యాలయం లో ఘనంగా డాక్టర్ బి.ఆర్. అంబేత్కర్ 135వ జయంతి వేడుకలు




వెలేరుపాడు : 14, ఏప్రిల్:వెలేరుపాడు మండలం ఉన్న రుద్రం కోట పంచాయతీ కార్యాలయంలో మంగళవారం ఘనంగా డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు రుద్రం కోట గ్రామపంచాయతీ ప్రత్యేక అధిఖా రి జి. జగదీష్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ శిల్పి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135,,వ జయంతి వేడుకలను అత్యంత వైభవంగా ఘనంగా నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి వేడుకలను ప్రత్యేకంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సచివాలయం సెక్రటరి కె. వెంకటేశ్వరావు సచివాలయం సిబ్బంది గ్రామ ప్రజలు మండల ఎం ఆర్ పి అధ్యక్షులు తుంగా. శ్రీనివాసు, అంబేద్కర్ యూత్ సభ్యులు, అభిమానులు కూటమి నాయకులు పాల్గున్నారు. ఈ సందర్భంగా సెక్రటరీ కె. వెం కటేశ్వరావు ముందుగా అంబేత్కర్ చిత్ర పటానికి పూలమాలలు సమర్పించి మాట్లాడుతూ, డాక్టర్ అంబేద్కర్ భారత దేశానికి అందించిన రాజ్యాంగం ప్రపంచంలోనే గొప్పదిగా నిలిచిందని తెలిపారు. సమాజంలో వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన కృషి అపారమని, ప్రతి ఒక్కరూ ఆయన చూపిన మార్గంలో నడవాలనిపిలుపునిచ్చారు. అదేవిదంగా కూటమి నాయకులు మండల బీజేపీ పార్టీ ప్రధాన కార్య దర్శి సారె. బాబ్జి మాట్లాడుతూ విద్య, సమానత్వం, సామాజిక న్యాయం వంటి విలువలు ప్రతి ఒక్కరిజీవితంలోప్రతిఫలించాలన్నారు. యువత అంబేత్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని సమాజ అభివృద్ధికి ముందుండాలని సూచించారు. అలాగే ప్రభుత్వం పేదల సంక్షేమం, విద్యాభివృద్ధి, ఉపాధి అవకాశాల పెంపు వంటి అంశాలపై కట్టుబడి పేర్కొన్నారు. అలాగే మండల ఎం ఆర్ పి నాయకులు తుంగా. శ్రీనివాసు మాట్లాడుతూ డాక్టర్ బీ ఆర్. అంబేత్కర్ రాసిన రాజ్యాంగం ను బట్టి నేడు మనం అందరం నడుచుకుంటున్నాము అని అయన రాసిన రాజ్యాంగము వలన అందరకి న్యాయం జరుగుతుంది అని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది ఎం. జయరాజు, ఈ. అనిత కుమారి వెల్ఫేర్ అసిస్టెంట్, కె. రాంబాబు వెటర్నరీ అసిస్టెంట్, కె. భవాని ఇంజనీరింగ్ అసిస్టెంట్,నలజర్ల. రాజేష్, జొన్నల. సత్యనారాయణ, గుండారపు. శివకృష్ణ, మెండం. రాజేష్, పూజారి. సీతారామరాజు, కొక్కెరపాటి. అర్నాజ్,కొక్కెరపాటి. యువరాజు, కొవ్వాల. రవి, గ్రామస్థులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వ్యూహాత్మక ఖనిజాల వేట

సాంకేతిక, రక్షణ రంగాల్లో స్వయంసమృద్ధి సాధించే దిశగా భారత్ కీలక అడుగు వేసింది. దేశీయంగా 'రేర్ ఎర్త్ పర్మనెంట్ మాగ్నెట్ల' (అరుదైన అయస్కాంత ఖనిజాలు) ఉత్పత్తిని భారీగా పెంచడమే కాకుండా లిథియం వంటి కీలక ఖనిజాల అన్వేషణను వేగవంతం చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. 2030 నాటికి ఏడాదికి 5,000 టన్నుల అరుదైన అయస్కాంత ఖనిజాల ఉత్పత్తి సామర్థ్యాన్ని చేరుకోవడమే లక్ష్యంగా ప్రణాళికలు సిద్ధం చేసినట్లు కేంద్ర శాస్త్ర సాంకేతిక శాఖ మంత్రి జితేంద్ర సింగ్ లోక్‌సభలో వెల్లడించారు.




### విశాఖలో ప్లాంట్ ప్రారంభం

అణుశక్తి విభాగం వెల్లడించిన వివరాల ప్రకారం, విశాఖపట్నంలో 'సమారియం-కోబాల్ట్' అయస్కాంతాల తయారీ ప్లాంట్ ఇప్పటికే కార్యకలాపాలు ప్రారంభించింది. దీని ప్రస్తుత సామర్థ్యం ఏడాదికి 500 టన్నులు. తదుపరి దశలో దీన్ని 2,000 టన్నులకు, ఆపై 2030 నాటికి 5,000 టన్నులకు పెంచనున్నారు. నియోడైమియం-ఐరన్-బోరాన్ వంటి అధునాతన అయస్కాంతాల తయారీపై పైలట్ ప్రాజెక్టును కూడా ప్రభుత్వం చేపట్టింది.

### పెరుగుతున్న డిమాండ్.. ప్రైవేటు భాగస్వామ్యం

ప్రస్తుతం దేశంలో ఈ అయస్కాంతాల అవసరం ఏడాదికి 4,000 టన్నులుగా ఉండగా 2030 నాటికి అది 8,000 టన్నులకు చేరుతుందని అంచనా. ఈ అంతరాన్ని భర్తీ చేసేందుకు ప్రభుత్వం అణుశక్తి చట్టంలో సవరణలు తీసుకువచ్చింది. తద్వారా కీలక ఖనిజాల అన్వేషణలో ప్రైవేట్ రంగ భాగస్వామ్యానికి పచ్చజెండా ఊపింది. అయితే, యురేనియం వంటి వ్యూహాత్మక వనరులపై మాత్రం ప్రభుత్వ నియంత్రణ కొనసాగుతుంది.

### లిథియం అన్వేషణపై దృష్టి

ఎలక్ట్రిక్ వాహనాలు (ఈవీ), పునరుత్పాదక ఇంధన నిల్వలకు అత్యంత కీలకమైన లిథియం కోసం రాజస్థాన్‌లోని దేగానా, జమ్మూ కాశ్మీర్‌లోని రియాసి జిల్లాల్లో ముమ్మరంగా పరిశోధనలు సాగుతున్నాయి. దేగానాలో ప్రాథమిక సర్వేలు పూర్తయ్యాయని త్వరలోనే తవ్వకాలు ప్రారంభమవుతాయని మంత్రి తెలిపారు. తమిళనాడు, ఒడిశా, ఆంధ్రప్రదేశ్, కేరళ రాష్ట్రాల్లో 'రేర్ ఎర్త్ కారిడార్ల'ను ఏర్పాటు చేయడం ద్వారా ఖనిజ శుద్ధి ప్రక్రియను బలోపేతం చేయనున్నారు.

### వీటిని ఎందుకు ఉపయోగిస్తారు?

ఈ అరుదైన ఖనిజాలు కేవలం ఎలక్ట్రానిక్స్ కోసమే కాకుండా.. రక్షణ రంగంలో క్షిపణులు, రాడార్ల తయారీలో, అంతరిక్ష రంగంలో శాటిలైట్ కమ్యూనికేషన్ సిస్టమ్స్‌లో, గ్రీన్ ఎనర్జీ విభాగంలో విండ్ టర్బైన్లు, ఈవీ మోటార్లలో ఇవి అత్యంత కీలకం. రాజస్థాన్, గుజరాత్, ఝార్ఖండ్ రాష్ట్రాల్లో శిలల రూపంలో ఉన్న ఖనిజ నిక్షేపాలను వెలికితీయడం కొంత సంక్లిష్టమైనప్పటికీ అధునాతన సాంకేతికతతో ఈ సవాలును అధిగమిస్తామని కేంద్రం ధీమా వ్యక్తం చేసింది.

# నేడు ఆటిజం అవేర్‌నెస్ డే చాట్‌బాట్

# అచ్చం అమ్మలా...

సాంకేతికతకు, సామాజిక స్పృహ తోడైతే అది మానవత్వానికి మరో అడుగు అవుతుంది. ఆటిజం ఉన్న పిల్లల కుటుంబాలు ఎదుర్కొనే సమస్యలు, సవాళ్ల గురించి తెలుసుకున్న ముగ్గురు ఇంజినీరింగ్ స్టూడెంట్స్ 'అయ్యో!' అనుకోవడానికి మాత్రమే పరిమితం కాలేదు. తమ ఆలోచనలు, సాంకేతిక జ్ఞానానికి పదును పెట్టి ఆటిజం ఉన్న పిల్లల పేరెంట్స్‌ను అన్ని రకాలుగా గైడ్ చేసే 24/7 థెరపిటిక్ ఏఐ--చాట్‌బాట్‌ను రూపొందించి ప్రపంచ దృష్టిని ఆకర్షించారు. సాంగ్లీ (మహారాష్ట్ర)లోని రాజారాంబాపు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ క్యాంపస్‌లో తెల్లవారుజామున అక్కడొకరు, ఇక్కడొకరు నిద్ర లేస్తున్నారు. అయితే ఒక కంప్యూటర్ ల్యాబ్ లోపల ముగ్గురు యువ ఇంజినీర్‌లు మాత్రం నిద్ర అనేదే లేకుండా దీక్షగా పనిలో నిమగ్నమయ్యారు. కోడ్‌ను మెరుగు పరుస్తూ, రెస్పాన్స్‌ను పరీక్షిస్తూ ఏఐ సిస్టమ్‌కు శిక్షణ ఇస్తున్నారు. 'న్యూరోస్టార్స్'గా పిలవబడే వైష్ణవి రాజ్‌కుమార్ పాటిల్, అభిషేక్ శివప్రసాద్, గణేష్ రామచంద్రలకు అదొక ప్రతిష్ఠాత్మక ప్రాజెక్ట్‌గా మారింది. ఆటిజం ఉన్న పిల్లల తల్లిదండ్రులు రోజూ ఎదుర్కొనే సవాళ్లను పరిష్కరించడంలో సహాయపడడానికి రూపొందించిన వారి ఏఐ--ఆధారిత చాట్‌బాట్ నేషనల్ ఏఐ హ్యాక్‌థాన్‌లో గ్రాస్ప్ 2026 గెలుచుకుంది. అయిదువేల మంది విద్యార్థులతో పోటీపడి ఈ ముగ్గురు 'ఏఐ ఫర్ సోషల్ గుడ్' విభాగంలో మొదటి స్థానాన్ని దక్కించుకున్నారు. లక్ష రూపాయల నగదు, మెంటర్‌షిప్ అవకాశాలు, ఇంటర్న్‌షిప్స్, ఒక యూరోపియన్ యూనివర్శిటీతో కలిసి పనిచేసే అవకాశం వారికి లభించింది.

### ఆ రోజు నుంచే...

ఈ ముగ్గురు మిత్రుల క్లాస్‌మేట్ ఒకరు ఒకరోజు తన సోదరికి ఉన్న ఆటిజం సమస్య గురించి వివరిస్తూ, తమ కుటుంబం పడే బాధలను చెప్పుకుంటూ వచ్చాడు. 'అయ్యో!' అనుకోవడానికే పరిమితం కాలేదు వారు. ఎంతోమంది యువతీయువకులతో 'యునైటెడ్ ఫర్ ఆటిజమ్' పేరుతో ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఊరూవాడ, పాఠశాలలు తిరుగుతూ ఆటిజం గురించి అవగాహన పరిచేవారు. కాలక్రమంలో ఇది 'డ్రీమ్ ఉడాన్ ఫౌండేషన్' అనే రిజిస్టర్డ్ ఎన్‌జీవోగా రూపాంతరం చెందింది. 'డ్రీమ్ ఉడాన్ ఫౌండేషన్'తో ప్రయాణం ప్రారంభించిన తరువాత లోపాలు ఎక్కడ ఉన్నాయో తెలుసుకోగలిగారు. మన దేశంలో ఆటిజం అనేది నిర్మాణాత్మక సవాళ్లతో కూడుకొని ఉంది. ఆటిజం గురించి బొత్తిగా అవగాహన లేని తల్లిదండ్రులు, పరిమిత సంఖ్యలో థెరపిస్ట్‌లు, అరుదైన సెషన్‌లు, అధిక ఖర్చులు... ఇలా చెప్పుకుంటూపోతే ఎన్నో ఉన్నాయి. కోవిడ్ కల్లోల కాలం తరువాత ఆటిజం కేసుల సంఖ్య 30 శాతం పెరిగిందనే వార్త ముగ్గురు మిత్రులను ఆందోళనకు గురి చేసింది.




### ఆ పరిశోధన ఫలితమే....

శాస్త్రీయమైన మార్గదర్శకత్వం ఉంటే 'ఇలా చేయాలి...అలా చేయకూడదు' అనే అవగాహన తల్లిదండ్రులకు ఉంటుంది. అయితే చాలామంది తల్లిదండ్రులకు శాస్త్రీయ మార్గదర్శకత్వం దొరకడం లేదు. ఈ పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని టెక్నికల్ స్టూడెంట్స్‌గా 'ఆటిజం కేర్'కు సంబంధించి అందుబాటులో ఉండే, తక్కువ ఖర్చు అయ్యే సాంకేతికత వైపు దృష్టి పెట్టిన ముగ్గురు మిత్రులు ఎన్నో పరిశోదనలు చేశారు. వారి పరిశోధన ఫలితమే.. 24/7 థెరపటిక్ ఏఐ--పవర్డ్ చాట్‌బాట్. 'ఇలా ఉండాలి... అంటూ చాట్‌బాట్‌కు సంబంధించి ఐడియా అయితే ఉందిగానీ, ఎలాంటి టూల్స్‌ను ఉపయోగించాలనేది మాకు తెలియదు' అని తొలిరోజులను గుర్తు చేసుకున్నాడు అభిషేక్. సాంకేతికతకు సంబంధించి తమ డిపార్ట్‌మెంట్ హెడ్ సహాయం తీసుకున్నారు. దీనికి ముందు...'చాట్‌జీపీటి కూడా ఆటిజంకు సంబంధించి మనం అడిగిన ప్రశ్నలకు సమాధానం చెబుతుంది కదా, మరి మీ ప్రత్యేకత ఏమిటి?' అని డిపార్ట్‌మెంట్ హెడ్ ప్రశ్నించారు. దీంతో మరింత లోతుగా పర్యశోధించాలనుకున్నారు. గూగుల్ సహకారంతో జరిగిన 'హాక్‌థాన్' వారికి ప్రోత్సాహాన్ని ఇచ్చింది. నెలరోజుల పాటు మెంటార్‌షిప్, గూగుల్ క్లౌడ్ టూల్స్‌కు యాక్సెస్ దొరకడంతో తమ సాంకేతిక విధానాన్ని అన్ని రకాలుగా మెరుగుపర్చుకునే అవకాశం వచ్చింది.

### స్కోర్ ఆధారంగా....

డిపార్ట్‌మెంట్ హెడ్ ప్రశ్న ముగ్గురిని విస్తృతమైన పరిశోధన క్షేత్రంలోకి తీసుకువెళ్లింది. తమ అన్వేషణలో భాగంగా రీట్రైవల్--అగ్‌మెంటెడ్ జనరేషన్ (ఆర్ఏజీ), ఆగ్నెటిక్ ఏఐలాంటి సాంకేతికతను అధ్యయనం చేయడం ప్రారంభించారు. కుటుంబాలతో ఎక్కువ సమయం గడిపిన కొద్దీ ప్రతి బిడ్డ అవసరాలు భిన్నంగా ఉంటాయని, ఆ అవసరాలకు తగినట్లుగా పరిష్కారాలు ఉండాలని ఆలోచించారు. అప్లికేషన్‌లో ఏక్యూ పరీక్షను ప్రవేశపెట్టారు. ఇది ప్రామాణికమైన క్లినికల్ స్క్రీనింగ్ సాధనం. దీనిని మరింత పర్సనలైజ్‌డ్‌గా తీర్చిదిద్దారు.

'తల్లిదండ్రుల ప్రశ్నలకు సమాధానం ఇచ్చినప్పుడు చాట్‌బాట్ స్కోర్‌ను రూపొందిస్తుంది. స్కోర్ 20 కంటే తక్కువ ఉంటే తక్కువ అని, 20 నుండి 30 మధ్య ఉంటే మధ్యస్థం అని, 30 కంటే ఎక్కువ ఉంటే సమస్య అధికం అని అర్థం. వీటి ఆధారంగా మేము సమాధానాలను సర్దుబాటు చేస్తాం' అని విపులీకరించాడు అభిషేక్. రెండో దశలో భాగంగా థెరపిస్ట్‌లతో మాట్లాడి వారు నిర్వహించే సెషన్‌లలోని విషయాల గురించి తెలుసుకున్నారు. ఆటిజం పిల్లలకు సంబంధించి తల్లిదండ్రులు రోజువారీగా ఎదుర్కొనే ఇబ్బందులు... అస్మాత్తుగా తీవ్రమైన కోపం, నిద్ర సమస్యలు... మొదలైన వాటిని దృష్టిలో పెట్టుకొని బిహేవియరల్ ట్రాకర్‌ను రూపొందించారు.

### డైలీ ట్రాకర్

పిల్లల్లో కొన్ని కీలక ప్రవర్తనలను (కీ బిహేవియర్స్) గుర్తించాం. నిద్ర తీరు, సంభాషణ, మానసిక స్థితి... మొదలైన వాటి ఆధారంగా తల్లిదండ్రులు తమ పిల్లల అవసరాలను నిరంతరం పర్యవేక్షించేలా డైలీ ట్రాకర్‌ను రూపొందించాం. తల్లిదండ్రులు రోజూ నమోదు చేసే వివరాలను వీక్లి ఇన్‌సైట్స్‌గా కన్వర్ట్ చేస్తుంది సిస్టమ్. కీలకమైన ప్రవర్తనల ఆధారంగా ఆటిజం ఉన్న పిల్లలను దృష్టిలో పెట్టుకొని డ్యాష్‌బోర్డ్ తయారవుతుంది. పిల్లలకు ఏమైనా సమస్యలు ఎదురైనప్పుడు ఏం చేయాలో తల్లిదండ్రులకు అర్థం కాకపోతే చాట్‌బాట్‌ను అడగవచ్చు. అది క్షణాల్లోనే సమాధానం ఇస్తుంది.

# జేబులో జ్యూసర్.. బాటిల్ బ్యాగ్ ఇవిగో సమ్మర్ గ్యాడ్జెట్స్






మీ సమ్మర్‌ను రిఫ్రెషింగ్‌గా మార్చే 'స్మార్ట్' మ్యాజిక్ ఇదిగో! ఈ అదిరిపోయే గాడ్జెట్స్‌తో చెమటలకు గుడ్ బై చెప్పేసి, చిల్ అవ్వండి!

జేబులో జ్యూసర్!

ఆఫీసులో ఉన్నప్పుడైనా లేదా జిమ్ పూర్తి చేసొచ్చినా, బయట దొరికే షుగర్ డ్రింక్స్ తాగి విసిగిపోయారా? ఎక్కడున్నా సరే 'ఫ్రెష్'గా జ్యూస్ చేసుకోవాలనుకుంటున్నారా? ఇందుకోసమే వచ్చేసింది ఈ రీచార్జబుల్ పోర్టబుల్ జ్యూసర్! ఇది మామూలు మిక్సీ కాదు, మీరు ఎక్కడికి వెళ్లినా వెంట తీసుకెళ్లగలిగే ఒక మినీ మ్యాజిక్ బాటిల్! పైగా దీనికి వైర్లు లేదా ప్లగ్ పాయింట్లతో పనిలేదు. ఇందులో ఉన్న పవర్‌ఫుల్ బ్యాటరీని మీ మొబైల్ చార్జర్ లేదా పవర్ బ్యాంక్‌తో చార్జ్ చేసుకుంటే చాలు. ప్రయాణాల్లో ఉన్నా, క్యాంపింగ్‌లో ఉన్నా సెకన్లలో తాజా ఫ్రూట్ జ్యూస్‌లు, స్మూతీలు రెడీ అయిపోతాయి. జ్యూసర్ లీక్--ప్రూఫ్ డిజైన్‌తో వస్తుంది, కాబట్టి మీ బ్యాగ్‌లో పెట్టుకున్నా చిందుతుందనే భయం ఉండదు. ధర రూ. 570 మాత్రమే!

### బాటిల్ బ్యాగ్!

బయటకి వెళ్ళినప్పుడు వాటర్ బాటిల్‌ను చేత్తో పట్టుకోలేక, బ్యాగ్‌లో పెడితే లోపల ఉన్న వస్తువులు తడిసిపోతాయని టెన్షన్ పడుతున్నారా? ఇకపై మీ బాటిల్‌ను స్టయిలిష్‌గా మోసుకెళ్లడానికి వచ్చేసింది ఈ వాటర్ బాటిల్ క్యారియర్ బ్యాగ్! ఇందులో బాటిల్‌తో పాటు మీ ఫోన్, డబ్బులు లేదా తాళాలు పెట్టుకోవడానికి ఒక జిప్పర్ పాకెట్ కూడా ఉంటుంది. పైగా దీనికి ఉన్న అడ్జస్టబుల్ షోల్డర్ స్ట్రాప్ వల్ల ఎవరికైనా ఇట్టే సెట్ అయిపోతుంది. వాటర్ ప్రూఫ్ మెటీరియల్‌తో తయారు చేయడం వల్ల వర్షం పడినా మీ ఫోన్, బాటిల్ సేఫ్‌గా ఉంటాయి! ఆఫీసుకైనా, జిమ్‌కైనా లేదా ట్రావెలింగ్‌కైనా ఈ బ్యాగ్ మీకు మంచి క్లాసీ లుక్‌ను ఇస్తుంది.

ధర రూ. 500 మాత్రమే!

### ఐస్ ముక్కల 'మ్యాజిక్ కప్పు'!

ఫ్రిజ్‌లో ఉన్న ఐస్ ట్రే నుంచి ఐస్ ముక్కల్ని తీయడానికి కుస్తీ పడుతున్నారా? తీరా తీశాక అవి అక్కడక్కడా విరిగిపోయి చిరాకు తెప్పిస్తున్నాయా? అయితే మీకోసం వచ్చేసింది ఈ సిలికాన్ ఐస్ మేకర్ కప్పు! ఇది మామూలు ఐస్ ట్రే కాదు, ఒక స్మార్ట్ సిలికాన్ సిలిండర్. ఇందులో నీళ్లు పోసి ఫ్రిజ్‌లో పెట్టుకుని ఐస్ తయారు చేసుకోవచ్చు. దీనికున్న చిన్న బటన్ నొక్కితే చాలు, అరవై చిన్న చిన్న ఐస్ ముక్కలు టకటకా రాలిపోతాయి! చూడటానికి కప్పులా చాలా చిన్నగా ఉంటూ, మీ ఫ్రిజ్‌లో అస్సలు చోటు ఆక్రమించదు. ఫుడ్ గ్రేడ్ సిలికాన్ తో తయారవ్వడం వల్ల చాలా సేఫ్, పైగా దీనికి ఉన్న మూత వల్ల ఫ్రిజ్‌లోని ఇతర వాసనలు ఐస్‌కు అంటుకోవు. ధర కేవలం రూ. 400 మాత్రమే!

# రైల్వే, ఎన్‌హెచ్ఏఐ ప్రణాళిక




## ప్రమాదాల నివారణకు కృత్రిమ మేధ
## ట్రాక్‌లపై లోపాలు గుర్తింపు
## బోగీలు పట్టాలు తప్పకముందే అప్రమత్తత
## జాతీయ రహదారులపై గుంతలు, పగుళ్ల ట్రేస్

అమరావతి: ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ప్రమాదాల నివారణకు కేంద్ర రైల్వేశాఖ, జాతీయ రహదారుల అభివృద్ధి సంస్థ (ఎన్‌హెచ్ఏఐ) శాఖులు ప్రత్యేక కార్యాచరణకు సన్నద్ధమవుతున్నాయి. ప్రధానంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్సు(ఏఐ) పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకుంటూ కార్యాచరణను రూపొందించాయి. రైల్వే ట్రాక్‌లపై లోపాలను ముందుగానే గుర్తించి ప్రమాదాలను నివారించేందుకు రైల్వే శాఖ ప్రణాళిక రూపొందించగా... జాతీయ రహదారులపై 30 రకాల లోపాలను గుర్తించి సరిచేసేందుకు జాతీయ రహదారుల అభివృద్ధి సంస్థ(ఎన్‌హెచ్ఏఐ) సన్నద్ధమవుతోంది. ఆ మేరకు ఆ రెండు శాఖల కార్యాచరణ ఇలా ఉంది..

### పట్టాలు తప్పకముందే అప్రమత్తం చేసే సీబీఎం

రైలు బోగీలు పట్టాలు తప్పకుండా ముందుగానే గుర్తించి దిద్దుబాటు చర్యలు చేపట్టేందుకు కేంద్ర రైల్వే శాఖ ఏఐ పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తీసుకువచ్చింది. 'కండీషన్ బేస్డ్ మానిటరింగ్(సీబీఎం) సిస్టం' పేరుతో ప్రత్యేక కార్యాచరణను చేపట్టింది. దక్షిణ కొరియాకు చెందిన గ్లోబిజ్ ఈ ఏఐ పరిజ్ఞానాన్ని రూపొందించింది. ముందుగా హైస్పీడ్ రైళ్లలో ఈ విధానాన్ని అమలులోకి తీసుకురావాలని నిర్ణయించింది. అనంతరం దశల వారీగా ఇతర రైళ్లలో కూడా ప్రవేశపెట్టనుంది. ఏఐ ఆధారిత సెన్సార్లను రైళ్లలో ఏర్పాటు చేస్తారు. రైలు చక్రాలు, బోగీలు, తలుపులు, ఎలెక్ట్రికల్ సిస్టంలలో ఏర్పాటు చేస్తారు. రైలు ప్రయాణిస్తున్నప్పుడు వచ్చే వైబ్రేషన్లు, రైలు మెకానికల్ బిహేవియర్‌ను ఈ సెన్సార్లు రికార్డు చేస్తాయి. రైలులోనే పొందుపరిచే ఎడ్జ్ సర్వర్లు వాటిని వెనువెంటనే విశ్లేషిస్తాయి. రైలు పట్టాలపై ఎక్కడైనా లోపాలు ఉంటే రైలు వైబ్రేషన్లు, మెకానికల్ బిహేవియర్‌లో వ్యత్యాసం తెలుస్తుంది. అంటే కొంత దూరంలో ఎక్కడో ట్రాక్‌పై లోపాలు ఉన్నాయని గుర్తించి అప్రమత్తం చేస్తుంది. దాంతో వెంటనే లోకో పైలట్ ట్రైన్ వేగాన్ని తగ్గించడంతోపాటు అవసరమైతే నిలిపివేస్తారు. అనంతరం రైల్వే సాంకేతిక బృందాలు ట్రాక్ వెంబడి పరిశీలించి లోపాలను సరిచేస్తాయి. తద్వారా ముందుగానే అప్రమత్తమై రైలు పట్టాలు తప్పడం వంటి ప్రమాదాలను నివారించవచ్చు. అందుకోసం రూపొందించిన సీబీఎం విధానాన్ని దేశంలో అన్ని రైళ్లలో దశల వారీగా ప్రవేశపెట్టాలన్నదే లక్ష్యమని రైల్వే శాఖ వర్గాలు చెబుతున్నాయి.

### జాతీయ రహదారులపై డాష్‌కామ్ చెక్

జాతీయ రహదారులపై గుంతలతోపాటు ఇతర లోపాలు గుర్తించేందుకు 'డాష్‌కామ్ అనలిటిక్స్ సర్వీసెస్' పేరిట ఎన్‌హెచ్ఏఐ సరికొత్త కార్యాచరణను చేపట్టింది. అందుకోసం అత్యధిక రిజల్యూషన్ ఉన్న స్మార్ట్ కెమెరా సేవలను అందుబాటులోకి తీసుకువచ్చింది. జాతీయ రహదారులపై రూట్ పెట్రోలింగ్ వాహనాలు(ఆర్‌పీవీ)లకు ఈ స్మార్ట్ కెమెరాలను అమరుస్తారు. పెట్రోలింగ్ చేస్తుంటే ఆటోమేటిగ్గా రహదారులను స్కాన్ చేస్తూ ఫొటోలు తీస్తాయి. 30 రకాల అంశాలను ఈ ఫొటోల ద్వారా గుర్తించవచ్చు. రహదారులపై చిన్న పగుళ్లు, గుంతలు, బారియర్లు లేకపోవడం, రాంగ్‌రూట్లో వాహనదారులు రోడ్లపైకి వచ్చేందుకు రోడ్లను కట్ చేయడం వంటివాటి ఫొటోలు నేరుగా 'సెంట్రల్ డేటా లేక్'పేరుతో ఏర్పాటు చేసే కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు చేరుతాయి. ఆ ఫొటోల ద్వారా గుర్తించిన లోపాలను ఎన్‌హెచ్ఏఐ అధికారులు సరిదిద్దుతారు. జీపీఎస్ విధానం ద్వారా లోపాలు ఉన్న ప్రదేశాన్ని కచ్చితంగా గుర్తించి మరమ్మతులు చేపడతారు. ఎన్‌హెచ్ఏఐ దేశంలో 40వేల కి.మీ. జాతీయ రహదారులను ఐదు జోన్లుగా విభజించి డ్యాష్‌కామ్ సిస్టం పరిధిలోకి తీసుకురానుంది. తద్వారా జాతీయ రహదారులపై ప్రమాదాలను తగ్గించాలన్నది ఎన్‌హెచ్ఏఐ లక్ష్యం.

# ప్రయోగాల నుంచి ప్రయోజనాల దిశగా..

## ఎంటర్‌ప్రైజ్ ఏఐ ముందున్న సవాళ్లు!

కృత్రిమ మేధ (ఏఐ) ఇప్పుడు కేవలం ప్రయోగశాలలకో, మొబైల్ యాప్‌లకో పరిమితమైన సాంకేతికత కాదు. ప్రపంచవ్యాప్తంగా వ్యాపార సంస్థలు తమ రోజువారీ కార్యకలాపాల్లో ఏఐని అంతర్భాగం చేసుకుంటున్నాయి. అయితే ప్రస్తుత పరిస్థితుల్లో 'మోడల్ సామర్థ్యం' కంటే ఇప్పుడు దాని 'నిర్వహణా సామర్థ్యం' పైనే చర్చ ఎక్కువగా జరుగుతోంది. ఈ నేపథ్యంలో ఎంటర్‌ప్రైజ్ ఏఐ మనుగడకు నియంత్రణ, సమన్వయం కీలకంగా మారుతున్నాయిని ప్రముఖ సంస్థ గార్ట్‌నర్ అంచనా వేసింది.




### 2027 నాటికి 40 శాతం ప్రాజెక్టులు రద్దు?

గార్ట్‌నర్ అంచనా ప్రకారం, 2027 చివరి నాటికి సుమారు 40 శాతం ఏజెంటిక్ ఏఐ ప్రాజెక్టులు మధ్యలోనే ఆగిపోయే ప్రమాదం ఉంది. ఇందుకు కారణం.. అంచనాలకు మించి నిర్వహణ ఖర్చులు పెరగడం, వ్యాపార పరంగా స్పష్టమైన విలువ జోడింపు కనిపించకపోవడం వంటివి ఆందోళన కలిగిస్తున్నాయి. ఇదిలాఉండగా, కేవలం ఏఐ మోడల్స్‌ను కొనుగోలు చేయడం వల్ల లాభం లేదని, పని విధానాన్ని పునర్నిర్మించడం, పటిష్టమైన పర్యవేక్షణ వ్యవస్థను ఏర్పాటు చేయడం ద్వారానే ఫలితాలు వస్తాయని మెకిన్సే పరిశోధనలు స్పష్టం చేస్తున్నాయి.




### అడ్డంకిగా అవాస్తవ సమాచారం

ఏఐ వ్యవస్థలు ఇచ్చే సమాచారం ఎంతవరకు నమ్మదగినది? అనే ప్రశ్న ఇప్పుడు పెద్ద కంపెనీలను వేధిస్తోంది. కేపీఎంజీ 2025 నివేదిక ప్రకారం.. 54 శాతం మంది ప్రతినిధులు డేటాలో ఉన్న అశాస్త్రీయతను ప్రధాన రిస్క్‌గా భావిస్తున్నారు. 45 శాతం మంది ఏఐ సృష్టించే తప్పుడు సమాచారం పట్ల ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యల వల్ల పైలట్ ప్రాజెక్టులు క్షేత్రస్థాయిలోకి రావడానికి జాప్యం జరుగుతోంది. ఇక్కడే గవర్నెన్స్(నియంత్రణ) ప్రాముఖ్యత సంతరించుకుంటోంది. ఏఐ తీసుకునే నిర్ణయాలకు ఎవరు బాధ్యత వహించాలి? ఆ నిర్ణయం వెనుక ఉన్న లాజిక్ ఏమిటి? అనే అంశాలపై స్పష్టత లేకపోతే సంస్థలు భారీ మూల్యాన్ని చెల్లించుకోవాల్సి వస్తుంది.

### సమీకృత పరిష్కారం

ప్రముఖ టెక్ నిపుణుడు, ఎవాల్యుయేట్‌ఐక్యూ సహ వ్యవస్థాపకుడు సంజయ్ కొప్పికర్ అభిప్రాయం ప్రకారం.. ఎంటర్‌ప్రైజ్ ఏఐలో గవర్నెన్స్, సమన్వయం అనేవి విడివిడి అంశాలు కావు. ఇవి ఒకే నాణేనికి ఉన్న రెండు పార్శ్వాలు. 'ఏఐని కేవలం అమలు చేయడం ముఖ్యం కాదు, దానిని నియంత్రించగలగడం, వివరించగలగడం, నమ్మదగినదిగా మార్చడం తక్షణ అవసరం' అని చెప్పారు.

### భారీ పెట్టుబడులు - రాబడిపై ఆందోళనలు

టెక్ దిగ్గజాలు జనరేటివ్ ఏఐ మౌలిక సదుపాయాల కోసం బిలియన్ల డాలర్లు కుమ్మరిస్తున్నాయి. నిత్యం కొత్త వెర్షన్లు, కొత్త మోడల్స్ మార్కెట్లోకి వస్తుండటంతో పాత టెక్నాలజీ త్వరగా కాలం చెల్లిపోతోంది. దీంతో పెట్టుబడిని ఎలా వెనక్కి తీసుకోవాలనే దానిపై కంపెనీలు వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నాయి. దాంతో కంపెనీలు క్లౌడ్ కంప్యూటింగ్ ఖర్చులను తగ్గించుకోవడానికి చిన్న, ప్రత్యేకమైన మోడల్స్ వైపు మొగ్గు చూపుతున్నాయి. ఏఐ ఇచ్చే అవుట్‌పుట్ నమ్మదగ్గదిగా ఉంటేనే క్లయింట్లు డబ్బు చెల్లించడానికి సిద్ధంగా ఉంటారు. అందుకే ట్రస్ట్‌ను ఒక ఫీచర్‌గా కంపెనీలు అమ్ముతున్నాయి. పూర్తిగా ఏఐపై ఆధారపడకుండా మానవ పర్యవేక్షణ ఉండేలా హైబ్రిడ్ వర్క్ ఫ్లోలను డిజైన్ చేస్తున్నాయి.

## తప్పుడు ప్రచారాన్ని ఎదుర్కోవాలి
### - కేరళ సిఎం పినరయ్ విజయన్



తిరువనంతపురం : అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా జరుగుతున్న ఎల్‌డిఎఫ్‌పై జరుగుతున్న తప్పుడు ప్రచారాన్ని ఎదుర్కోవాలని, సత్యాన్ని ప్రచారం చేయాలని శనివారం కేరళ ముఖ్యమంత్రి పినరయ్ విజయన్ మద్దతుదారులను కోరారు. ఎన్నికల సందర్భంగా ఓటర్లతో మమేకమవ్వడం తనకు పరిమితులున్నాయని విజయన్ అన్నారు. కేరళ అభివృద్ధిలో ఓ పెద్ద ముందడుగు వేయగల దశకు చేరుకుందని ఆయన అన్నారు. పరిపాలనా పరిమితులు, నాయకత్వ బాధ్యతలు నిర్వర్తిస్తుండగా తాను ఎన్నికల ప్రచారంలో పాల్గొనలేకపోయినట్లు ఆయన పేర్కొన్నారు. ఆయనకు బదులు తన మద్దతుదారులు ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నందుకు వారిని ఆయన ప్రశంసించారు. శనివారం కేరళ ముఖ్యమంత్రి పినరయ్ విజయన్ ధర్మదాం నియోజకవర్గంలోని కన్నూర్ పొదువాచేరిలో జరిగిన ఓ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'కేరళ అభివృద్ధిలో పెద్ద ముందడుగు వేయగల దశకు చేరుకుంది. ప్రతి రాష్ట్రం సాధారణ అభివృద్ధితోపాటు ముందుకు సాగగలగాలి. అభ్యర్థిగా నాకు కొన్ని పరిమితులు ఎదురయ్యాయి. నేను ఎక్కువమంది ఓటర్లతో సంభాషించలేకపోయాను. నేను ఇతర నియోజకవర్గాలకు కూడా వెళ్లి ఉండాల్సింది. కానీ ప్రచారంలో పాల్గొనలేకపోయాను. ఆ విషయాన్ని మీరు అర్థం చేసుకున్నారు. దానిని మీరు ఒక పరిమితిగా భావించకుండా ఆ బాధ్యతను స్వీకరించి ప్రచారం చేశారు. ఈ సమయంలో తప్పుడు ప్రచారం వ్యాప్తి చెందుతుంది. ప్రజలకు అసలు నిజాలు తెలియజేయడంపైనే దృష్టి పెట్టాలి అని విజయన్ కోరారు.

## బిజెపి హింసను రెచ్చగొట్టాలని చూస్తోంది : మమతా బెనర్జీ



కోల్‌కతా : ఎన్నికల సందర్భంగా పశ్చిమబెంగాల్‌లో బిజెపి హింసను రెచ్చగొట్టాలని చూస్తోందని ఆరాష్ట్ర సిఎం మమతాబెనర్జీ వ్యాఖ్యానించారు. నేడు ఆమె మల్దాలోని మణీక్‌చక్‌లో జరిగిన ఎన్నికల ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. బిజెపి చేసే ఎలాంటి రెచ్చగొట్టే చర్యలకు లొంగిపోవద్దని ప్రజలను కోరారు. బిజెపి హింసను రెచ్చగొట్టాలని చూస్తోంది. మాల్దాలోని మోతాబరిలో చేసినట్లుగానే ప్రజలను టార్గెట్ చేసుకోవడానికి కేంద్ర సంస్థల్ని ఉపయోగిస్తోంది అని మమతా అన్నారు. పోలింగ్ ముగిసిన తర్వాత ఇవిఎంలు, వీవీప్యాట్ యంత్రాలను కాపాడుకోవాలని ఆమె మహిళలను కోరారు. ఇక మాల్దా ఘెరావ్ ఘనటపైనా ఆమె మాట్లాడారు. 'రెండు మతతత్వ పార్టీలు న్యాయమూర్తులను ఘెరావ్ చేసి పారిపోయాయి. ఇప్పుడు ఎన్ఐఎ స్థానిక యువతను వేధిస్తోంది' అని మమతా అన్నారు. ఈ సందర్భంగా మాల్దాలో సమావేశం నిర్వహించి, ఓటర్ల జాబితా నుంచి పేర్లు తొలగించిన ప్రజలతో మాట్లాడాలని అమిత్‌షాకు ఆమె సవాల్ విసిరారు.

## తప్పుడు ప్రచారాన్ని ఎదుర్కోవాలి :
## కరళ సిఎం పినరయ్ విజయన్

తిరువనంతపురం : అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా జరుగుతున్న ఎల్‌డిఎఫ్‌పై జరుగుతున్న తప్పుడు ప్రచారాన్ని ఎదుర్కోవాలని, సత్యాన్ని ప్రచారం చేయాలని శనివారం కేరళ ముఖ్యమంత్రి పినరయ్ విజయన్ మద్దతుదారులను కోరారు. ఎన్నికల సందర్భంగా ఓటర్లతో మమేకమవ్వడం తనకు పరిమితులున్నాయని విజయన్ అన్నారు. కేరళ అభివృద్ధిలో ఓ పెద్ద ముందడుగు వేయగల దశకు చేరుకుందని ఆయన అన్నారు. పరిపాలనా పరిమితులు, నాయకత్వ బాధ్యతలు నిర్వర్తిస్తుండగా తాను ఎన్నికల ప్రచారంలో పాల్గొనలేకపోయినట్లు ఆయన పేర్కొన్నారు. ఆయనకు బదులు తన మద్దతుదారులు ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నందుకు వారిని ఆయన ప్రశంసించారు. శనివారం కేరళ ముఖ్యమంత్రి పినరయ్ విజయన్ ధర్మదాం నియోజకవర్గంలోని కన్నూర్ పొదువాచేరిలో జరిగిన ఓ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'కేరళ అభివృద్ధిలో పెద్ద ముందడుగు వేయగల దశకు చేరుకుంది. ప్రతి రాష్ట్రం సాధారణ అభివృద్ధితోపాటు ముందుకు సాగగలగాలి. అభ్యర్థిగా నాకు కొన్ని పరిమితులు ఎదురయ్యాయి. నేను ఎక్కువమంది ఓటర్లతో సంభాషించలేకపోయాను. నేను ఇతర నియోజకవర్గాలకు కూడా వెళ్లి ఉండాల్సింది. కానీ ప్రచారంలో పాల్గొనలేకపోయాను. ఆ విషయాన్ని మీరు అర్థం చేసుకున్నారు. దానిని మీరు ఒక పరిమితిగా భావించకుండా ఆ బాధ్యతను స్వీకరించి ప్రచారం చేశారు. ఈ సమయంలో తప్పుడు ప్రచారం వ్యాప్తి చెందుతుంది. ప్రజలకు అసలు నిజాలు తెలియజేయడంపైనే దృష్టి పెట్టాలి అని విజయన్ కోరారు.

## 28 జిల్లాలతో ఎపి కొత్త మ్యాప్ ..!

అమరావతి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జిల్లాల సంఖ్య 28 కి పెరిగింది. పరిపాలనా సౌలభ్యం కోసం రాష్ట్ర పటంలో మార్పులు చేసిన ప్రభుత్వం, రెండు కొత్త జిల్లాలను ఏర్పాటు చేసింది. ఈ మేరకు 28 జిల్లాలతో కూడిన నూతన మ్యాప్‌ను ఎపి విపత్తు నిర్వహణ సంస్థ అధికారికంగా విడుదల చేసింది. ఈ మ్యాప్‌లో రాష్ట్ర రాజధానిగా అమరావతిని స్పష్టంగా పేర్కొనడం గమనార్హం. ప్రకాశం జిల్లా పశ్చిమ ప్రాంతాలను వేరు చేస్తూ మార్కాపురం కేంద్రంగా ఒక జిల్లాను, పశ్చిమ గోదావరి, ఏలూరు జిల్లాల్లోని కొన్ని ప్రాంతాలతో పోలవరం కేంద్రంగా మరో జిల్లాను ఏర్పాటు చేశారు. వెనుకబడిన ప్రాంతాల అభివఅద్ధి, పోలవరం ప్రాజెక్టు ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ప్రజలకు పాలనను మరింత చేరువ చేసేందుకు, అభివఅద్ధిని వికేంద్రీకరించే లక్ష్యంతోనే ఈ పునర్విభజన చేపట్టినట్లు ప్రభుత్వం చెబుతోంది. గతంలో 13 జిల్లాలుగా ఉన్న ఎపి, వైఎస్ జగన్ హయాంలో 26 జిల్లాలుగా మారింది. తాజాగా ఈ సంఖ్య 28 కి చేరింది. కొత్త జిల్లాల ఏర్పాటుతో ఆయా ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు, ప్రభుత్వ సేవలు మరింత వేగంగా అందుబాటులోకి వస్తాయని అధికారులు ఆశిస్తున్నారు. ముఖ్యంగా రాజధాని విషయంలో కొంతకాలంగా నెలకొన్న సందిగ్ధతకు తెరదించుతూ, అధికారిక మ్యాప్‌లో అమరావతిని రాజధానిగా చేర్చడం ఈ ప్రకటనలో కీలక పరిణామం.

## అమెరికా - ఇజ్రాయిల్ ఇరాన్ అణు విద్యుత్ కేంద్రంపై దాడి



టెహ్రాన్ : అమెరికా - ఇజ్రాయిల్ ఇరాన్‌పై క్షిపణి దాడికి పాల్పడింది. శనివారం దక్షిణ ఇరాన్‌లోని బుషెహర్ అణు విద్యుత్ కేంద్రం సమీపంలో అమెరికా - ఇజ్రాయిల్ క్షిపణి దాడికి పాల్పడింది. ఈ దాడి ఘటనలో ఒక భద్రతా సిబ్బంది ప్రాణాలు కోల్పోయారు. ఈ విషయాన్ని ఇరాన్ వార్తా సంస్థ తస్నీమ్ వెల్లడించింది. ఈ దాడి వల్ల ప్లాంట్‌లోని ప్రధాన భాగాలకు నష్టం జరగలేదు. కానీ ఈ ప్లాంట్ సహాయ భవనం దెబ్బతింది అని మీడియా వెల్లడించింది. ఈ దాడికి ముందు ఇరాన్‌లోని నైరుతి ఖుజెస్తాన్ ప్రావిన్స్‌లోని మ?షహర్ పెట్రో కెమికల్ జోన్లపై అమెరికా -- ఇజ్రాయిల్‌లు వైమానిక దాడికి చేయగా.. ఐదుగురు గాయలపాలయ్యారు.

# సూపర్ 'పవర్‌గేమ్'లో భారత్ డైలమా!



డామిట్, కథ అడ్డం తిరిగింది. ట్రంపూ, నెతన్యాహూ కలిసి రాసుకున్న స్క్రిప్టులో లేని సన్నివేశం ఎదురైంది. ఈ యాంటీ క్లైమాక్స్ వాళ్లు ఊహించింది కాకపోవచ్చు. వ్యూహం ప్రకారమే దాడులు జరిగిన తొలిరోజున ఇరాన్ ఆధ్యాత్మిక అధినేత అలీ ఖమేనీని హతం చేశారు. ఈ దెబ్బకు ఇరాన్ జావకారిపోయి ఉండాలి. మత పాలనను వ్యతిరేకించే ఇరాన్ ప్రజలు లక్షల సంఖ్యలో వీధుల్లోకి వచ్చి ట్రంపు మహాశయునికి జైకొట్టి ఉండాలి. మహా అయితే నాలుగు రోజుల్లో ఇరాన్ సర్కార్‌ను పీక పట్టుకొని మోకాళ్ల మీద కూర్చోబెట్టి అవమానకరమైన షరతుల మీద సంతకం పెట్టించి ఉండాలి. ఇదీ వ్యూహం. నాలుగు రోజులు కాదు. నాలుగు వారాలు గడిచిపోయాయి. ఏమైంది? హార్మూజ్ అనే ఒక సముద్రపు ఇరుకు సందులో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ పీకను దొరకబుచ్చుకొని దాని కణత మీద తుపాకీ గురిపెట్టి కూర్చున్న ఇరాన్ దృశ్యం ఇప్పుడు స్పష్టంగా కనిపి స్తున్నది. నాలుగున్నర దశాబ్దాలుగా ఇరాన్ మీద ఆర్థిక ఆంక్ష లను అమెరికా అమలు చేస్తున్నది. దాని చమురు అమ్మకాలను నిషేధించింది. తాజా పరిణామాలతో, చమురు నౌకల రవా ణాకు ఆటంకాలను తొలగించాలని విజ్ఞప్తి చేయడంతోపాటు ఇరాన్ కూడా అమ్ముకోవచ్చంటూ తాత్కాలిక 'అనుమతి'ని ప్రసాదించింది. ఇదేమీ ట్రంప్ 'కరుణ' కాదు, కాళ్ల బేరమని అర్థమవుతూనే ఉన్నది. ఇరాన్‌పై యుద్ధం కారణంగా తలెత్తిన ఇంధన సంక్షోభంపై ప్రపంచ దేశాలు తనను వేలెత్తి చూపకుండా ఓ నెలరోజుల సడలింపును ఆయన ప్రకటించారు. గతంలో చాటుమాటుగా చైనాకు చమురు సరఫరా చేసి, దాన్నుంచి వస్తు--సేవలను పొందుతున్న ఇరాన్ ఇప్పుడు రైట్ రాయల్‌గా రోజుకు 140 మిలియన్ డాలర్ల విలువైన చమురు అమ్మకాలను ప్రారంభించింది. దాడుల్లో ఇరాన్‌కు జరిగిన ఆస్తి నష్టంపై స్పష్టమైన అంచనాలు ఇంకా రాలేదు గానీ, చమురు విక్రయం ద్వారా బహిరంగంగా రోజుకు సుమారు 1400 కోట్ల రూపాయలను (ఇండియన్ కరెన్సీలో) ఇరాన్ ఆర్జిస్తున్నది. అమె రికా మాత్రం చేతి చమురును బాగానే వదిలించుకుంటున్నదని ఆ దేశంలోనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటివరకు రోజుకు సగటున ఒకటిన్నర బిలియన్ డాలర్ల చొప్పున యుద్ధ జ్వాలలకు అమెరికా ఆహుతిస్తున్నదని లెక్కలు తేలుతున్నాయి. మొదటి మూడు వారాల్లో 30 బిలియన్ డాలర్లను అర్పించు కోవలసి వచ్చింది. ఇరాన్ దాడుల్లో గల్ఫ్ ప్రాంతంలోని అమె రికా సైనిక స్థావరాలు భారీగా ధ్వంసమయ్యాయి. వాటి పున రుద్ధరణ పేరుతో ఇంకో 200 బిలియన్ డాలర్లను కేటాయించాలని అమెరికా కాంగ్రెస్‌ను పెంటగన్ (రక్షణ శాఖ కేంద్రం) కోరుతున్నది. పెంటగన్ అభ్యర్థనపై ప్రతిపక్ష డెమోక్రాట్లే కాదు, కొందరు పాలక రిపబ్లికన్లు కూడా దుమ్మెత్తిపోస్తున్నారు. అమెరికా ప్రజల జీవన ప్రమాణాలను ఫణంగా పెట్టి ఏం సాధించాలని ఇరాన్ యుద్ధంలో ఇంత పెద్దమొత్తంలో తగలేస్తున్నారని వారు ట్రంప్ సర్కార్‌ను నిగ్గదీస్తున్నారు. ఇప్పటికే 39 ట్రిలియన్ డాలర్ల అప్పులతో సతమతమవుతున్న అమెరికా ఆర్థిక వ్యవస్థపై ఈ నిరర్థక యుద్ధ ఖర్చు మోయలేని భారాన్ని మోపుతుందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇరాన్‌పై హఠాత్తుగా ఇజ్రాయె ల్‌తో కలిసి దాడులకు తెగబడటానికి స్పష్టమైన కారణాన్ని కూడా ట్రంప్ ప్రభుత్వం చెప్పలేకపోయింది. అణ్వస్త్ర బూచీ అనే అరిగిపోయిన రికార్డునే అది ఇప్పటికీ ప్లే చేస్తున్నది. ఇరాన్ అణ్వస్త్ర కార్యక్రమం ఆరోపణలపై ఇప్పటికే అంత ర్జాతీయ అణుశక్తి ఏజెన్సీ (ఏఐఈఏ) అక్కడ తనిఖీలు చేసింది. అణ్వాయుధాలను తయారుచేయడానికి ఇరాన్ ప్రయత్నిస్తున్న దనేందుకు ఎటువంటి ఆధారాలు లభించలేదని ఆ సంస్థ డైరెక్టర్ జనరల్ రఫేల్ గ్రాసీ స్పష్టంగా ప్రకటించారు. అయినప్పటికీ అమెరికాకు, ఇజ్రాయెల్‌కు మాత్రం ఇరాన్ అణుబూచీ కనిపి స్తూనే ఉన్నది. ఇరాన్‌ను నిర్వీర్యం చేస్తే పశ్చిమాసియాలో పెత్తనం చేసే అవకాశం ఇజ్రాయెల్‌కు లభిస్తుంది. ఇరాన్ దన్నుతో ఆ ప్రాంతంలో ప్రమాదకరంగా తయారైన టెర్రరిస్టు గ్రూపులు హెజ్బుల్లా (లెబనాన్), హూతీ (యెమెన్), హమాస్ (పాలస్తీనా)లు కూడా తోక ముడుస్తాయి. ఇదీ ఇజ్రాయెల్ ఆలోచన.

మరి అమెరికాకు ఒనగూడే ప్రయోజనం ఏమిటి? 1979లో జరిగిన ఇస్లామిక్ రివల్యూషన్‌లో పదవీ చ్యుతుడైన రాజు రెజా పహ్లవీ. ఆయన అమెరికా కీలుబొమ్మ. ఆ కాలంలో ఇరాన్ నుంచి కారుచౌకగా అమెరికా చమురు కొనుగోలు చేసేది. ఇప్పుడింకో కీలుబొమ్మను కూర్చోబెడితే మళ్లీ ఆ అవకాశం ఉండొచ్చు. కానీ, యుద్ధానికి అదేమంత పెద్ద కారణం కాదు. అమెరికా ఇంధన భద్రతకు అంత ప్రమాదమేమీ లేదు. పైగా ప్రపంచంలోనే అత్యధిక చమురు నిల్వలున్న వెను జువేలా దేశం అమెరికాకు కూతవేటు దూరంలోనే ఉన్నది. దాని అధ్యక్షుడు మదురో, ఆయన సతీమణిని కిడ్నాప్ చేసి ఆ దేశాన్ని అమెరికా తన చెప్పుచేతుల్లోకి తీసుకున్నది. వెనుజువేలా కూడా ఇరాన్‌లాగే చైనాకు మిత్రదేశం కావడం ఇక్కడ గమనార్హం. భారత్ లాగే చైనా కూడా ఇంధన భద్రత గల దేశం కాదు. పైగా దాని ఇంధనావసరాలు చాలా ఎక్కువ. వెనుజువేలా, ఇరాన్ దేశాలు అమెరికా ఆంక్షల నేపథ్యంలో మలేసియా, రష్యా వంటి దేశాల ద్వారా క్రూడ్ ఆయిల్‌ను శుద్ధి చేసి చైనాకు పంపి స్తాయి. చైనాకు ప్రధాన చమురు సరఫరాదారైన రష్యా కూడా అమెరికా ఆంక్షలను ఎదుర్కొంటున్నదే కావడం విశేషం. ప్రపంచ చమురు రవాణాలో ఇరవై శాతానికి పైగా సాగే హార్మూజ్ జలసంధిని యుద్ధ నేపథ్యంలో ఇరాన్ తన పూర్తి నియంత్రణలోకి తీసుకున్నది. అక్కడి నుంచి చమురు రవాణా చేసే నౌకలపై టోల్ ఫీజు వసూలు చేయాలని ఆలోచిస్తున్నట్టు ఒక లీక్‌ను ఇరాన్ వదిలింది. అంతేకాదు, ఆ ఫీజు అమెరికా డాలర్లలో కాకుండా చైనా యువాన్‌లలో వసూలు చేయాలని ఆలోచిస్తున్నట్టు కూడా వార్తలు వచ్చాయి. ఈ వార్తలు వచ్చిన మరుసటి రోజే ట్రంప్ ఐదు రోజుల దాడుల విరామాన్ని ప్రకటించాడు. దాన్ని తర్వాత ఏప్రిల్ 6 దాకా పొడిగించాడు. ఇజ్రాయెల్ దాడులు మాత్రం ఆగలేదు. డాలర్‌కు సవాల్ ఎదురైతే అమెరికా తట్టుకోలేదు. అందు లోనూ డాలర్ ఆధిపత్యానికి ఊపిరిపోసిన చమురు రంగంలో పోటీ ఎదురైతే చేటుకాలం దాపురించినట్టే. యాభయ్యేళ్ల కింద చమురు ఎగుమతి చేసే గల్ఫ్ దేశాల రక్షణ బాధ్యతను అమెరికా తీసుకున్నది. ప్రతిగా చమురు కొనుగోలు చేసే దేశాలు అందుకు చెల్లించాల్సిన సొమ్మును అమెరికా డాలర్లలో చెల్లించాలి. ఇంధన అవసరాలు అన్ని దేశాలకూ ఉంటాయి కనుక డాలర్ డిమాండ్ పెరిగింది. ఇప్పుడు ఇరాన్ యుద్ధం నుంచి వెనక్కు తగ్గి అమె రికా తోక ముడిస్తే, ఇరాన్ దాడుల్లో తీవ్రంగా నష్టపోతున్న అరబ్ దేశాల రక్షణ బాధ్యత నుంచి అమెరికా వైదొలగి నట్టవుతుంది. అప్పుడు చమురు అమ్మకాన్ని డాలర్లలోనే కొనసాగించవలసిన అవసరం ఈ దేశాలకు ఉండదు. యువాన్, రూబుల్, యెన్ దేన్నయినా వాళ్లు అంగీకరించే అవకాశం ఉంటుంది. ఇటువంటి పరిణామం సంభవిస్తే అమెరికా శిరస్సు మీద నుంచి అగ్రరాజ్యం అనే కిరీటం ఊడి కిందపడ్డట్టే! విరామం తాత్కాలికమే. ఇరాన్ పూర్తిగా లొంగిపోయి, తమ అనుకూల ప్రభుత్వాన్ని అక్కడ ప్రతిష్ఠించే దాకా దాడులు చేయాలని అమెరికా తొలుత భావించింది. అలా జరగాలంటే ఇరాన్ గడ్డమీద తన సేనలను దించాల్సి ఉంటుంది. ఇరాన్ భౌగోళిక స్వరూపం దృష్ట్యా దాంతో భూతల యుద్ధం సాధ్యం కాదని రక్షణ నిపుణులు చెబుతారు. ఉత్తర దక్షిణ సరిహద్దుల్లో సహజమైన కోట గోడగా ఉన్న పర్వత శ్రేణులే ఇందుకు కారణం. మధ్యేమార్గంగా ఇరాన్ చమురు నిల్వచేసే ఖార్గ్ దీవినో, పర్షియన్ గల్ఫ్‌లో ఉన్న దీవుల్లో మరోదాన్నో ఆక్రమించాలని అమెరికా భావిస్తున్నది. ఆ దీవి ద్వారా హార్మూజ్ నుంచి చమురు కంటెయినర్లు సజావుగా వెళ్లేలా పర్యవేక్షించి యుద్ధంలో విజయం సాధించినట్లు ప్రకటించుకోవాలని భావిస్తున్నది. పర్షియన్ గల్ఫ్ దీవుల ఆక్రమణ కూడా అమెరికా -- ఇజ్రాయెల్ ఊహిస్తున్నంత సులభం కాదు. ఇరాన్ నుంచి తీవ్రమైన ప్రతిఘటననే ఎదుర్కోవలసి ఉంటుంది. నాలుగు వేల కిలోమీటర్ల దూరంలోని డిగో గార్షియా దీవులపైకే క్షిపణులను ప్రయోగించిన ఇరాన్ పట్టుమని పది కిలోమీటర్ల దూరం లేని దీవుల్లో అమెరికా సైన్యం దిగితే మిన్నకుంటుందా? పర్షియల్ గల్ఫ్‌లో పెనుమంటలు చెలరేగవచ్చు. దుబాయ్, అబుధాబీ, దోహా, రియాద్ నగరాల వైభవోజ్వల కాంతులు మసక బారవచ్చు. అన్నిటినీ మించి ప్రపంచ ఆర్థిక గమనం తీవ్రమైన ఒడిదుడుకులకు లోనుకావచ్చు. మన దేశం సంగతి సరేసరి. ఇరాన్ మన దేశం పట్ల కొంత ఉదారంగా ఉన్నప్పటికీ నాలుగు వారాల ఘర్షణే దేశంలో తీవ్రమైన ప్రభావాన్ని చూపెడుతున్నది. ఈ ఘర్షణ వారాల్లోంచి నెలల్లోకి మారితే తీవ్ర సంక్షో భాన్ని చవిచూడవలసి రావచ్చు. మన రాజకీయ నాయకత్వ దీక్షా దక్షతలకు, ప్రజా సమూహాల సమైక్యతకు ఇది పరీక్షా కాలం. ప్రపంచాన్ని ఆందోళనకరమైన పరిస్థితుల్లోకి నెట్టివేస్తున్న ఈ అంతర్జాతీయ పరిణామాల్లో ఒక ప్రముఖ దేశంగా, అత్యధిక జనాభా గల దేశంగా ఉన్న భారత్ పోషించవలసిన పాత్ర ఏమిటన్నది కూడా చర్చించుకోవలసిన సందర్భం. తన సూపర్ పవర్ హోదాను, తన ఆధిపత్యంలోని ఏకధ్రువ ప్రపంచ గమనాన్ని నిలబెట్టుకునేందుకు అమెరికా ప్రయత్నిస్తున్నది. ఆర్థికంగా -- సాంకేతిక పరంగా అనూహ్యమైన ప్రగతిని సాధించిన చైనా ఈ తరహా ప్రపంచ గమనపు దిశను మార్చాలని సహజంగానే భావిస్తుంది.

### బెంగాల్ ప్రజలకు మీరంటే ఇష్టం లేదు!
### అమిత్ షా ప్రకటనపై సీఎం మమత ఎద్దేవా
### మాల్దా ఘటన ఎంఐఎం కుట్ర అంటూ ఆరోపణ

# 365 రోజులున్నా ఫలితం శూన్యం



గజోల్: అసెంబ్లీ ఎన్నికల వేళ పశ్చిమ బెంగాల్‌లో 15 రోజులుపాటు ఉంటానంటూ కేంద్ర హోంమంత్రి అమిత్ షా చేసిన ప్రకటనపై సీఎం మమతా బెనర్జీ తనదైన శైలిలో స్పందించారు. 'అమిత్ షా అన్నా, బీజేపీ అన్నా బెంగాల్ ప్రజలకు గిట్టదు. అందుకే అమిత్ షా ఇక్కడ 15 రోజులు కాదు..ఏకంగా 365 రోజులపాటు మకాం వేసినా ఎలాంటి ఫలితమూ ఉండదు'అంటూ వ్యాఖ్యానించారు. శుక్రవారం మాల్దా జిల్లా గజోల్‌లో ఎన్నికల ర్యాలీలో ప్రసంగించారు. మాల్దాలో సర్ దరఖాస్తుల పరిశీలనకు వెళ్లిన న్యాయాధికారులను 8 గంటలపాటు నిర్బంధంలో ఉంచిన ఘటనపై మమత స్పందిస్తూ.. బీజేపీ హైదరాబాద్ కోకిల ఈ కుట్రకు పథకం వేసిందంటూ పరోక్షంగా ఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఒవైసీని ఉద్దేశిస్తూ వ్యాఖ్యానించారు. ఇటీవల టీఎంసీ నుంచి వేరుపడి ఆమ్ జనతా ఉన్నయన్ పేరుతో పార్టీ పెట్టిన హుమాయూన్ కబీర్‌కు మద్దతు ప్రకటించిన ఎంఐఎం చీఫ్ ముస్లింల ఓట్లు చీల్చేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. బీజేపీ హైదరాబాద్ నుంచి తీసుకువచ్చిన ఎంఐఎం, ఐఎస్ఎఫ్ కార్యకర్తలకు మాల్దా ఘటనలో ప్రమేయం ఉందన్నారు. ఇందులో కాంగ్రెస్ హస్తం కూడా ఉందని చెప్పారు. 'మాల్దా ఘటన బెంగాల్ పరువును మంటగలిపింది. ఈ ఘటనకు కారణం స్థానికులు కారు. వాళ్లకు ఇబ్బందులు ఉండే ఉండొచ్చు. బయటి వ్యక్తులే వారిని ఈ ఉచ్చులోకి లాగారు. హైదరాబాద్ నుంచి తమ మతానికి చెందిన కొందరిని వెంటేసుకు వచ్చిన ఒక బీజేపీ కోయిల దీని వెనుక ఉంది. పారిపోయేందుకు ప్రయత్నిస్తున్న వారిని ఎయిర్‌పోర్టులో మా సీఐడీ బృందం రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకుంది'అని మమత తెలిపారు. 'బెంగాల్ అంటే ఢిల్లీ మాదిరిగా కాదు. వివిధ ప్రభుత్వ సంస్థలను వాడుకుంటూ, ఓటర్లకు డబ్బు ఎరవేసి ఏదైనా చేయొచ్చని అనుకుంటే కుదరదు'అని స్పష్టం చేశారు. బీజేపీ ఓటమి ఖాయమని తనకు తెలుసునన్నారు. రాష్ట్రంలోని పోలీస్ యంత్రాంగం ఇప్పటికీ తన నియంత్రణలోనే ఉందని, ఎన్నికల కమిషన్ అధీనంలోకి వెళ్లలేదని చెప్పారు.

# తిరోగాముల పురోగమనం



మన దేశానికి గల ఘనతలు ఎన్నైనా చెప్పుకోవచ్చు; సనాతన సంప్రదాయ పరంపరను ఎంతైనా కొనియాడుకోవచ్చు. అలాగని గతవైభవ సంకీర్తనలతోనే కాలం వెళ్లబుచ్చడం ఏమాత్రం వివేకమున్న పని కాదు. వర్తమానంలో చెప్పుకోదగినది ఏదీ లేనప్పుడు; భవితవ్యం అగమ్యగోచర అయోమయంగా మారినప్పుడు బుద్ధి పనిచేయక చాలామంది తమ గత వైభవాన్ని పదే పదే చెప్పుకుంటూ తన్మయంలో మునిగిపోతుంటారు. వర్తమా నంలోని వేగాన్ని అందుకోలేక, భవితవ్యంలోని అభివృద్ధిని అంచనా వేయలేక 'గత కాలము మేలు వచ్చు కాలము కంటెన్' అని వలపోస్తూ ఉంటారు. ఇలాంటి వారిది తిరుగులేని తిరోగమన ధోరణి. గత వైభవ స్తోత్రాలు వల్లించేవారు దాదాపు అన్ని రంగాల్లోనూ ఉంటారు కాని, పదవులకు శాశ్వతంగా దూరమైన రాజకీయ నాయకుల్లోను; తెరమరుగైపోయిన సినీ ప్రముఖుల్లోను; పాఠకులు పట్టించుకోని రచయితలు, కవులలోను; ఆధ్యాత్మిక ప్రవచన కర్తల్లోను తిరోగమనవాదులు ఎక్కువగా కనిపిస్తారు. బహిరంగ వేదికల మీద మైకులు దొరికితే వీరి వాగ్ధారకు మాత్రమే కాదు, వాగ్ధాష్టీకాలకు కూడా అంతు ఉండదు. ఇటీవలి కాలంలో ఇలాంటి వాగ్ధాష్టీకాల ఉదంతాలే వార్తలకెక్కుతున్నాయి; ప్రసార మాధ్యమాల కార్యక్రమాల్లో ప్రధాన చర్చాంశాలవుతున్నాయి; సామాజిక మాధ్యమాల్లో రణగొణలవు తున్నాయి. గత వైభవ గాథలను మితిమీరి ఊదరగొడుతుంటే, జనాలకు విసుగు పుడుతుంది. ఒక్కసారి చరిత్రను తరచి చూసుకుంటే, 'గతమంతా తడిసె రక్తమున/ కాకుంటే కన్నీళులతో' అని శ్రీశ్రీ ఎందుకన్నాడో ఎవరికైనా సులువుగానే బోధపడుతుంది. గతం నుంచి పాఠాలు నేర్చుకోని వర్తమానానికి భవిష్యత్తు ఉండదు. గతంతో పోల్చి చూసు కున్నప్పుడు వర్తమానం సాధించే ఎలాంటి పురోగతినైనా స్వాగతించాల్సిందే! గతంలో జరిగిన పొరపాట్లకు వర్తమానంలో జరిగే ఎలాంటి దిద్దుబాటునైనా హర్షించాల్సిందే! సమీప గతం పట్ల ఎరుక కలిగిన సామాన్య ప్రజానీకం వర్తమానంలో చోటుచేసుకునే ఎలాంటి సానుకూలతనైనా ఆమోదిస్తుంది. కాని, తిరోగాములకు వర్తమాన సానుకూలతలు ఇనుపగుగ్గిళ్లలా మింగుడుపడవు. తమ ఘనతకు ఎక్కడ భంగం వాటిల్లుతుందోననే భయంతో నోటికి పని చెబుతారు. ఏ వేదిక దొరికినా, సమయ సందర్భాలతో, ఉచితానుచితాలతో నిమిత్తం లేకుండా తమ లోలోపలి అక్కసునంతా వెళ్లగక్కుతారు. జనాభాలో తిరోగాములు ఇప్పుడు కొత్తగా పుట్టుకొచ్చిన వాళ్లేమీ కాదు. పురాణకాలంలోని పురాతన రాజ్యాలలోనూ ఇలాంటి కురచబుద్ధుల తిరోగాములు ఉండే వారు. వీళ్లు నిత్యదుఃఖితులు. ఇలాంటి వాళ్ల గురించే 'ఈర్ష్?యఘ్ణ ఘృణీ నసంతుష్టః క్రోధనో నిత్యశంకితః/ పరభాగ్యోపజీవీ చ షడతే నిత్యదుఃఖితాః' అని విదురనీతి చెబుతుంది. ఇతరుల పట్ల ఈర్ష్యపడేవారు; ఇతరులను నిష్కారణంగా అసహ్యించు కునే వారు; నిత్యం అసంతృప్తితో రగిలిపోయేవారు; ఉత్తపుణ్యానికే కోపంతో చిర్రుబుర్రు లాడేవారు; ప్రతి విషయాన్నీ అనుమానించేవారు; ఇతరుల భాగ్యంపై ఆధారపడి జీవించే పరాన్నభుక్కుల వంటివారు నిత్యం దుఃఖంతోనే కొట్టుమిట్టాడుతుంటారు. అంతటితోనే ఆగరు. తమ పరిసరాల్లోని మనుషుల సంతోషాన్ని కూడా హరించేస్తారు. సామాజిక వేదికలను అధిరోహిస్తే, యావత్ సమాజంలోని సుఖశాంతులకే భంగం కలిగిస్తారు. 'వివేక తిరోగమనే మూర్ఖత్వ పురోగమనం' అని రష్యన్ రచయిత తామెర్లాన్ కుజ్గోవ్ ఇలాంటి బాపతు తిరోగాముల గురించే వ్యాఖ్యానించాడు. సమాజానికి చేటు కలిగించే తిరోగాములను కనీసం సామాజిక వేదికలకు దూరంగా ఉంచడం మంచిది. లేకుంటే, వాళ్లు మూర్ఖత్వ పురోగమనాన్ని మరింత ముందుకు తీసుకుపోవడానికి కృషి చేస్తారు. వారి కృషిని సమాజం భరించలేదు. ఇటీవలే ప్రభుత్వ బిరుదాంకితుడైన ఒక ప్రవచనకర్త ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేసే మధ్యాహ్న భోజన పథకంలో పిల్లలకు పోషకాహారంగా గుడ్లు పెట్టడం మీద నోరుపారేసుకుని కలకలం రేపిన ఉదంతం ఈ కృషికి తాజా ఉదాహరణ. ఇలాంటివి పునరావృతం కాకుండా చూసుకోవడం పురోగామి సమాజం బాధ్యత.

# నభా నటేష్ అందాల తుఫాన్.. ఈసారి హాట్‌నెస్ పీక్‌లో!



తెలుగు తెరపై తనదైన ముద్ర వేసిన అందాల భామ నభా నటేష్, తాజాగా సోషల్ మీడియాలో సెగలు పుట్టిస్తోంది. బ్లాక్ కలర్ శారీలో తన హాట్ అందాలను ఆరబోస్తూ ఆమె ఇచ్చిన స్టిల్స్ ఇప్పుడు ఇంటర్నెట్‌ను షేక్ చేస్తున్నాయి. కొన్ని రోజుల తర్వాత రీ-ఎంట్రీ ఇచ్చిన ఈ 'ఇస్మార్ట్' పిల్లా, వరుస ప్రాజెక్టులతో బిజీగా ఉండటమే కాకుండా.. గ్లామర్ డోస్ పెంచి అభిమానుల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తోంది. అసలు ఆ ఫోటోల విశేషాలేంటో చూద్దాం.

## బ్లాక్ శారీలో నభా మెరుపులు.. వైరల్ అవుతున్న ఫోటోలు:

నభా నటేష్ అంటేనే ఒక ఎనర్జీ. సినిమాల్లోనే కాదు, సోషల్ మీడియాలో కూడా ఆమె చాలా యాక్టివ్‌గా ఉంటుంది. తాజాగా ఈ ముద్దుగుమ్మ బ్లాక్ కలర్ శారీలో అదిరిపోయే ఫోటోషూట్ చేసింది. తన నడుము ఒంపులు, ఎద అందాలు హైలెట్ అయ్యేలా ఆమె ఇచ్చిన బోల్డ్ స్టిల్స్ చూసి నెటిజన్లు ఫిదా అయిపోతున్నారు. "బ్లాక్ బ్యూటీ అంటే నీవే నభా" అంటూ కామెంట్స్ సెక్షన్‌ను నింపేస్తున్నారు. ప్రస్తుతం ఈ ఫోటోలు ఇన్‌స్టాగ్రామ్‌లో విపరీతంగా ట్రెండ్ అవుతున్నాయి.

## నన్ను దోచుకుందువటే నుండి ఇస్మార్ట్ శంకర్ వరకు:



కన్నడ సోయగం అయిన నభా, 2018లో 'నన్ను దోచుకుందువటే' సినిమాతో టాలీవుడ్‌లోకి అడుగుపెట్టింది. ఆ సినిమా ఆశించిన ఫలితాన్ని ఇవ్వకపోయినా, పూరీ జగన్నాథ్ దర్శకత్వంలో వచ్చిన 'ఇస్మార్ట్ శంకర్' ఆమె దశను మార్చేసింది. ఆ సినిమాలో తెలంగాణ యాసలో మాట్లాడుతూ, మాస్ లుక్‌లో నభా చేసిన హంగామా అంతా ఇంతా కాదు. ఇక ఆ ఒక్క సినిమాతో ఓవర్‌నైట్ స్టార్ అయిపోయిన ఈ బ్యూటీ, వరుసగా క్రేజీ ఆఫర్లను దక్కించుకుని తెలుగు ప్రేక్షకుల ఫేవరెట్ హీరోయిన్‌గా మారిపోయింది.

## ప్రమాదం నుంచి కోలుకుని.. అదిరిపోయే రీ-ఎంట్రీ:

కెరీర్ ఫుల్ స్వింగ్‌లో ఉన్న సమయంలోనే నభాకు ఒక చిన్న యాక్సిడెంట్ జరిగింది. దీనివల్ల ఆమె కొంతకాలం పాటు సినిమాలకు బ్రేక్ ఇచ్చి బెడ్ రెస్ట్ తీసుకోవాల్సి వచ్చింది. ఆ గ్యాప్ తర్వాత మళ్ళీ ఫుల్ ఎనర్జీతో రీ-ఎంట్రీ ఇచ్చింది. ఇక ఇటీవల ప్రియదర్శి సరసన 'డార్లింగ్' చిత్రంతో పలకరించినప్పటికీ, ఆ సినిమా బాక్సాఫీస్ వద్ద నిలబడలేకపోయింది. అయినప్పటికీ నభా క్రేజ్ ఏమాత్రం తగ్గలేదు. ప్రస్తుతం ఆమె చేతిలో మూడు భారీ ప్రాజెక్టులు ఉండటం విశేషం.

## స్వయంభు, నాగబంధంతో మళ్ళీ ఫామ్‌లోకి:

ప్రస్తుతం నభా నటేష్ 'స్వయంభు', 'నాగబంధం' మరియు 'ట్రైసన్ నాయుడు' వంటి విభిన్నమైన చిత్రాల్లో నటిస్తోంది. ఈ సినిమాలు ఆమె కెరీర్‌కు చాలా కీలకం కానున్నాయి. ముఖ్యంగా పీరియాడిక్ డ్రామాగా వస్తున్న స్వయంభుపై భారీ అంచనాలు ఉన్నాయి. ఇక ఈ సినిమాల్లో కనీసం రెండు హిట్టయినా నభా రేంజ్ మళ్ళీ టాప్ ప్లేస్‌కు వెళ్లడం ఖాయం. అటు గ్లామర్ పరంగా, ఇటు నటన పరంగా తనను తాను నిరూపించుకోవడానికి నభా గట్టిగానే ప్రయత్నిస్తోంది.

## ముగింపు: ఇస్మార్ట్ పిల్లా ఈజ్ బ్యాక్:

యాక్సిడెంట్ వంటి కష్టాలను దాటుకుని మళ్ళీ వెండితెరపై మెరవడానికి నభా చేస్తున్న కృషిని అభినందించాల్సిందే. తన గ్లామర్‌తో కుర్రాళ్ల మనసు గెలుచుకుంటూనే, మరోవైపు వైవిధ్యమైన పాత్రలతో మెప్పించడానికి సిద్ధమవుతోంది. మరి రాబోయే సినిమాలతో ఈ అందాల భామ బాక్సాఫీస్ వద్ద ఎలాంటి మ్యాజిక్ చేస్తుందో వేచి చూడాలి. ఏది ఏమైనా, తన హాట్ ఫోటోలతో నభా మరోసారి సోషల్ మీడియా క్వీన్ అని నిరూపించుకుంది.



# రాయ్ లక్ష్మి బీచ్ గ్లామర్.. నెటిజన్లకు విజువల్ ట్రీట్!









సౌత్ ఇండియన్ సినిమా గ్లామర్ క్వీన్, 'రత్తాలు' ఫేమ్ రాయ్ లక్ష్మి మరోసారి సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. తన హాట్ లుక్స్‌తో ఎప్పటికప్పుడు కుర్రకారు గుండెల్లో రైళ్లు పరిగెత్తించే ఈ భామ, తాజాగా స్విమ్మింగ్ పూల్‌లో చిల్ అవుతున్న ఫోటోలను షేర్ చేసింది. వెకేషన్ మూడ్‌లో ఉన్న లక్ష్మి, తన పర్‌ఫెక్ట్ ఫిగర్‌తో ఇంటర్నెట్‌ను హీటెక్కిస్తోంది. కేవలం గంటల్లోనే ఈ ఫోటోలు నెట్టింట వైరల్‌గా మారి ఫ్యాన్స్‌ను కట్టిపడేస్తున్నాయి. ఆ విశేషాలు చూద్దాం..

## వెకేషన్ ఎంజాయ్ చేస్తూ.. ఓనింగ్ ది మోమెంట్:

రాయ్ లక్ష్మి ప్రస్తుతం తన బిజీ షెడ్యూల్ నుంచి చిన్న బ్రేక్ తీసుకుని వెకేషన్ ఎంజాయ్ చేస్తోంది. ఇందులో భాగంగా స్విమ్మింగ్ పూల్‌లో దిగిన కొన్ని స్టన్నింగ్ ఫోటోలను తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో పోస్ట్ చేసింది. ఈ ఫోటోలకు, నేను మాత్రమే.. ఈ క్షణాన్ని ఆస్వాదిస్తూ అనే ఆసక్తికరమైన క్యాప్షన్‌ను జోడించింది. ఆమె చూపులు, ఆ గ్లామర్ చూస్తుంటే కుర్రాళ్లకు నిద్రపట్టడం కష్టమే అనిపిస్తోంది. ఎప్పటిలాగే తన స్టైలిష్ లుక్స్‌తో తనేంటో మరోసారి నిరూపించుకుంది.

## రత్తాలు క్రేజ్.. ఐటెం సాంగ్స్ స్పెషలిస్ట్:

తెలుగు ప్రేక్షకులకు రాయ్ లక్ష్మి అనగానే ముందుగా గుర్తొచ్చేది 'ఖైదీ నెంబర్ 150'లోని 'రత్తాలు రత్తాలు' సాంగ్. మెగాస్టార్ చిరంజీవితో కలిసి ఆమె వేసిన స్టెప్పులు థియేటర్లను ఊపేశాయి. అలాగే పవన్ కళ్యాణ్ 'సర్దార్ గబ్బర్ సింగ్'లో కూడా స్పెషల్ సాంగ్‌తో అలరించింది. కేవలం ఐటెం సాంగ్స్ మాత్రమే కాకుండా, 'కాంచనమాల కేబుల్ టీవీ' వంటి సినిమాల్లో హీరోయిన్‌గా నటించి తన నటనతోనూ మెప్పించింది. సౌత్ ఇండస్ట్రీలో గ్లామర్ అండ్ డ్యాన్స్ అంటే రాయ్ లక్ష్మి పేరే వినిపిస్తుంది.

## ఫిట్‌నెస్ రహస్యం.. 30 ప్లస్‌లోనూ అదే అందం:

రాయ్ లక్ష్మికి ప్రస్తుతం 36 ఇయర్స్, కానీ ఆమెను చూస్తుంటే ఇరవై ఏళ్ల అమ్మాయిలాగే కనిపిస్తుంది. ఆమె ఫిట్‌నెస్ పట్ల తీసుకునే జాగ్రత్తలే అందుకు కారణం. నిత్యం యోగా, జిమ్ వర్కవుట్స్ చేస్తూ తన బాడీని చాలా పర్‌ఫెక్ట్‌గా మెయింటైన్ చేస్తోంది. అందుకే ఆమె ఏ డ్రెస్ వేసినా, ముఖ్యంగా బికినీ ఫోటో షూట్‌లు చేసినా అవి ఇన్‌స్టంట్‌గా వైరల్ అవుతుంటాయి. టాలీవుడ్, కోలీవుడ్, మాలీవుడ్ ఇలా అన్ని భాషల్లోనూ ఆమెకు భారీ ఫాలోయింగ్ ఉండటానికి ఇదే ప్రధాన కారణం.

## సోషల్ మీడియా క్వీన్:

మొత్తానికి రాయ్ లక్ష్మి తన లేటెస్ట్ ఫోటోలతో మరోసారి హాట్ టాపిక్ అయిపోయింది. సినిమా అవకాశాల సంగతి పక్కన పెడితే, సోషల్ మీడియాలో మాత్రం ఆమె రేంజ్ తగ్గడం లేదు. తన వెకేషన్ ఫోటోలను చూసి నెటిజన్లు రకరకాల కామెంట్స్ చేస్తున్నారు. "నిజమైన బికినీ క్వీన్ అంటే నువ్వే" అంటూ అభిమానులు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. మరి ఈ రేంజ్ గ్లామర్ షో చేస్తున్న మన 'రత్తాలు'కు త్వరలోనే మరిన్ని క్రేజీ ఆఫర్లు రావాలని మనమూ కోరుకుందాం.

# దేశీ నైట్స్.. లుక్స్ తో చంపేస్తున్న బాలయ్య బ్యూటీ!



సమయం దొరికితే చాలు వెకేషన్స్ అంటూ ఎంజాయ్ చేస్తున్న హీరోయిన్స్ అటు డే టైం లోనే కాకుండా ఇటు నైట్ టైమ్స్ లో కూడా నగర అందాలను చూస్తూ.. ఆస్వాదిస్తూ గ్లామర్ తో అభిమానులను కూడా అలరిస్తున్నారు. ఈ క్రమంలోనే బాల్కనీలో పౌర్ణమి వెన్నెలలో చల్లని గాలులకు మరింత హీట్ పుట్టించేలా అందంగా ముస్తాబయి అందరి మనసులు దోచుకుంటోంది ప్రముఖ బ్యూటీ ప్రగ్యా జైస్వాల్. మెరూన్ రెడ్ కలర్ చీర కట్టి అందాలు ఆరబోస్తూ.. బాల్కనీలో నగర అందాలను ఆస్వాదిస్తూ షేర్ చేసిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి. పైగా ఈ ఫోటోలకు దేశీ లుక్స్ అంటూ జోడించిన క్యాప్షన్ విపరీతంగా ఆకట్టుకుంటుంది. ఇక ఈ మధ్యకాలంలో ఎక్కువగా గ్లామర్ వలకబోస్తూ ప్రేక్షకులను అలరిస్తున్న ప్రగ్యా జైస్వాల్ మరొకసారి మేడ మీద నుంచి అందాలు ఆరబోయడంతో అభిమానులు ఈమె అందానికి ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు.. ప్రగ్యా జైస్వాల్ అందం చూసి అభిమానులు ఒక్కొక్కరు ఒక్కో విధంగా కామెంట్ చేస్తూ ఆమెపై తమ ప్రేమను పంచుకుంటున్నారు. మొత్తానికైతే ప్రగ్యా జైస్వాల్ షేర్ చేసిన ఈ ఫోటోషూట్ సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ప్రగ్యా జైస్వాల్ మధ్యప్రదేశ్ లోని జబల్పూర్ లో జన్మించింది. పూణేలోని సింబయాసిస్ లా స్కూల్ లో చదివింది. అలాగే సింబయాసిస్ విశ్వవిద్యాలయంలో చదువుతున్న రోజుల్లోనే వివిధ రకాల అందాల పోటీలలో పాల్గొని విజయవంతమైన మోడల్గా ఎదిగింది. కళా, సంస్కృతి రంగంలో ఈమె సాధించిన విజయానికి గానూ 2014 జనవరి 22న సింబయాసిస్ సాంస్కృతిక్ పురస్కారం కూడా లభించింది. 2008లో సెమినా మిస్ ఇండియా అందాల పోటీల్లో పాల్గొని మిస్ ఫ్రెష్ ఫేస్, మిస్ ఫ్రెండ్ ఆఫ్ ఎర్త్ టైటిల్స్ ను సొంతం చేసుకుంది . అంతేకాదు డాబర్ వాటిక , మిలీనియం హైపర్ మార్కెట్ ఫర్ దుబాయ్, రిలయన్స్ డిజిటల్ ఎక్స్బిబి వంటి ఎన్నో పాపులర్ బ్రాండ్స్ కి అంబాసిడర్ గా కూడా చేసింది. అలా పాపులారిటీ సొంతం చేసుకున్న ప్రగ్యా జైస్వాల్ తొలిసారి 2014లో తెలుగు, తమిళ్ ద్విభాష చిత్రమైన దేగాలో అవకాశం అందుకుంది. ఆ తర్వాత టిట్టు ఎంబీఏ అనే హిందీ సినిమాతో బాలీవుడ్లోకి అడుగుపెట్టిన ఈమె 2015లో తెలుగులో వచ్చిన మిర్చి లాంటి కుర్రాడు సినిమాతో తెలుగు సినీ పరిశ్రమలోకి ఎంట్రీ ఇచ్చింది. ఈ సినిమాతో ప్రేక్షకులను పెద్దగా ఆకట్టుకోకపోయినా ఆ తర్వాత క్రిష్ దర్శకత్వంలో వచ్చిన కంచె సినిమాలో నటించింది. ఈ సినిమాతో మంచి పేరు కూడా సొంతం చేసుకుంది. నిజానికి క్రిష్ గతంలో తీసిన గబ్బర్ ఈజ్ బ్యాక్ అనే సినిమాలో పాత్ర కోసం ఆడిషన్ ఇచ్చింది. కానీ ఆ పాత్ర ఆమెకు లభించలేదు. అందుకే క్రిష్ తన తదుపరి చిత్రంలో ఈమెకు అవకాశం కల్పించారు. ఇక అఖండ, డాకు మహారాజ్ సినిమాలతో భారీ పాపులారిటీ అందుకున్న ఈమె.. ఇప్పుడు మళ్లీ స్టార్ హోదాను దక్కించుకోవడానికి ప్రయత్నాలు చేస్తోంది.

# అంతర్జాతీయ వేదికపై మరోసారి.. అరుదైన ఘనత సాధించిన రష్మిక!



## అంతర్జాతీయ వేదికపై రెండవసారి..

పుష్ప, పుష్ప 2, యానిమల్, ఛావా, సికందర్ , ది గర్ల్ ఫ్రెండ్, కుబేర ఇలా వరుస పెట్టి సినిమాలు చేస్తూ బాక్సాఫీస్ వద్ద భారీ కలెక్షన్స్ వసూలు చేస్తూ.. బాక్సాఫీస్ క్వీన్ గా పేరు సొంతం చేసుకుంది రష్మిక మందన్న . ఇదిలా ఉండగా అటు కెరియర్ పరంగా బిజీగా మారిన ఈమె.. ఇటు వ్యక్తిగతంగా తన ప్రాణ స్నేహితుడైన విజయ్ దేవరకొండ తో ఏడడుగులు కూడా వేసింది. ఇక ఇప్పుడు వివాహితగా మారిన తర్వాత తన భర్త విజయ్ దేవరకొండ తో కలిసి చేస్తున్న తొలి చిత్రం రణబాలి. ఇప్పటికే ఈ సినిమాలోని రాయలసీమ ప్రాంతానికి సంబంధించి షూటింగ్ షెడ్యూల్ ను పూర్తి చేసుకున్నారు. మరొకవైపు మైసా అనే సినిమాలో కూడా నటిస్తోంది రష్మిక . ఇలా కెరియర్ పరంగా వరుస చిత్రాలతో బిజీగా మారిన ఈమె తాజాగా మరోసారి అంతర్జాతీయ వేదికపై కనిపించనుంది. అంతేకాదు ఈ అరుదైన అవకాశాన్ని అందుకున్న మొట్టమొదటి భారతీయ సినీ నటిగా పేరు కూడా సొంతం చేసుకుంది రష్మిక.

పేరుకే కన్నడ బ్యూటీ.. నేడు టాలీవుడ్ స్టార్ హీరోయిన్గా భారీ పాపులారిటీ సొంతం చేసుకున్న రష్మిక మందన్న గురించి పరిచయాలు ప్రత్యేకంగా అవసరం లేదు.. అందం అభినయంతో కాదు నటనతో ఊహించని ఇమేజ్ సొంతం చేసుకుంది ఈ చిన్నది.. నేడు పాన్ ఇండియా స్టార్ హీరోయిన్గా చలామణి అవుతున్న ఈమె.. గత మూడు సంవత్సరాలుగా వరుస చిత్రాలతో.. ఊహించని విజయాలతో.. బాక్సాఫీస్ కలెక్షన్స్ తో స్టార్ హీరోల రికార్డులను కూడా బ్రేక్ చేస్తోంది అనడంలో సందేహం లేదు.

## ఇండియా స్వీట్ హార్ట్ గా రష్మిక..



పూర్తి వివరాల్లోకి వెళితే.. జపాన్ లోని టోక్యోలో మే 23వ తేదీన జరగనున్న " క్రంచీరోల్ యానిమే అవార్డ్స్ 2026"లో రష్మిక ప్రజెంటర్ గా వ్యవహరించబోతోంది. ఈ ప్రతిష్టాత్మక వేదికపై ఈమె రెండవసారి కనిపించడం గమనార్హం.. 2024 లోనే ఈమె ఈ అవార్డ్స్ వేడుకల్లో ప్రజెంటర్ గా సందడి చేసిన విషయం తెలిసిందే. ఇప్పుడు మరొకసారి ఈ అవకాశం అందుకోవడంతో అభిమానులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అంతేకాదు ఈ ప్రతిష్టాత్మక వేదికపై వరుసగా రెండుసార్లు అవార్డులు అందజేస్తున్న తొలి భారతీయ నటిగా రష్మిక చరిత్ర సృష్టించింది. పైగా పుష్ప సినిమాతో జపాన్ లో భారీ క్రేజ్ సంపాదించుకున్న ఈమెను క్రంచీరోల్ సంస్థ "ఇండియా స్వీట్ హార్ట్" గా అభివర్ణించింది.

## పుష్ప మూవీ తోనే సాధ్యం..

ఇకపోతే ఈ క్రెడిట్ మొత్తం పుష్ప సినిమాకే లభిస్తుందని అభిమానులు కూడా కామెంట్లు చేస్తున్నారు. ఎందుకంటే పుష్ప సినిమాలో శ్రీవల్లి పాత్రతో అందరినీ ఆకట్టుకుంది రష్మిక. జపాన్లో ఈ సినిమా విడుదల చేసినప్పుడు శ్రీవల్లి పాత్రకు అక్కడి జపాన్ ఆడియన్స్ ఫిదా అయిపోయారు. ఆమెకు విపరీతమైన ఫాలోయింగ్ కూడా వచ్చేసింది. ఈ నేపథ్యంలోనే అక్కడి సోషల్ మీడియా ఫాలోయింగ్ చూసి నిర్వాహకులు ఈమెను వరుసగా మళ్లీ ఆహ్వానించినట్లు తెలుస్తోంది . ఏది ఏమైనా భారతీయ నటీమణులు ఇలా గ్లోబల్ స్టార్లుగా ఎదుగుతున్నారు అనడానికి రష్మిక మరో ఉదాహరణగా నిలిచింది అని చెప్పవచ్చు. ఇప్పటికే ఆస్కార్ వేదికపై ప్రియాంక చోప్రా రెండవసారి కనిపించి సంచలనం సృష్టించింది.

# బాహుబలి 2 ని టచ్ చేయడానికి ధురంధర్ పోరాటం?





రణవీర్ సింగ్ ప్రధాన పాత్రలో నటించిన -ధురంధర్ 2: ది రివెంజ్- బాక్సాఫీస్ వద్ద ప్రభంజనం సృష్టిస్తోంది. ఈ చిత్రం ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా రూ. 1,500 కోట్ల మార్కును దాటి రికార్డుల వేటను కొనసాగిస్తోంది. అయితే భారతీయ సినిమా చరిత్రలో మైలురాళ్లుగా నిలిచిన బాహుబలి 2, దంగల్ వంటి చిత్రాల లైఫ్ టైమ్ కలెక్షన్లను చేరుకోవడానికి ఈ సినిమా ఇంకా కష్టపడాల్సి ఉంది. ప్రస్తుతం ఈ చిత్రం వసూళ్ల పరంగా నెమ్మదించినా.. ఫర్వాలేదనిపించే వసూళ్లతో ముందుకు సాగుతోంది. తాజా సమాచారం ప్రకారం... ఉత్తర అమెరికా బాక్సాఫీస్ వద్ద 'ధురంధర్ 2' సరికొత్త చరిత్ర సృష్టించింది. దాదాపు తొమ్మిదేళ్ల పాటు చెక్కుచెదరకుండా ఉన్న -బాహుబలి 2- రికార్డును ఇది అధిగమించింది. అమెరికాలో బాహుబలి 2 సాధించిన 20.80 మిలియన్ డాలర్ల వసూళ్లను -ధురంధర్ 2- కేవలం రెండు వారాల్లోనే దాటేసి 24.39 మిలియన్ డాలర్ల పైచిలుకు వసూళ్లతో అగ్రస్థానంలో నిలిచింది. ఓవర్సీస్ మార్కెట్‌లో భారతీయ సినిమా సత్తాను చాటిన ఈ విజయం పరిశ్రమలో హాట్ టాపిక్‌గా మారింది. తన సినిమా రికార్డును ధురంధర్ 2 బ్రేక్ చేయడంపై -బాహుబలి- నటుడు రానా దగ్గుబాటి సానుకూలంగా స్పందించారు. రికార్డులు తిరగరాయడం పరిశ్రమ అభివృద్ధికి సంకేతమని రానా పేర్కొన్నారు. ఒక దశాబ్దం తర్వాత అయినా సరే ఈ స్థాయిలో వసూళ్లు రావడం శుభపరిణామమని ఆయన కొనియాడారు. భారతీయ సినిమా సాధిస్తున్న ఈ విజయాలు కేవలం ఆరంభం మాత్రమేనని.. భవిష్యత్తులో మన కథలు ప్రపంచవ్యాప్తంగా మరిన్ని అద్భుతాలు సృష్టిస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రపంచవ్యాప్తంగా అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రాల జాబితాలో అగ్రస్థానానికి చేరాలంటే ధురంధర్ 2 ముందు పెద్ద లక్ష్యాలే ఉన్నాయి. ఇది -పుష్ప 2- (రూ. 1742 కోట్లు) రికార్డును టచ్ చేయాల్సి ఉంది. తర్వాత బాహుబలి 2 (రూ. 1820 కోట్లు) రికార్డులను అధిగమించాలంటే ఇంకా సుమారు 320 కోట్ల రూపాయలు రాబట్టాలి. ఒకవేళ అమీర్ ఖాన్ దంగల్ సాధించిన రూ.2,070 కోట్లు ఆల్ టైమ్ రికార్డును సవాలు చేయాలంటే మరో 500 కోట్లకు పైగా వసూలు చేయాల్సి ఉంటుంది. ప్రస్తుతం థియేట్రికల్ రన్ నెమ్మదించిన నేపథ్యంలో ఈ లక్ష్యాలను చేరుకోవడం ఆసక్తికరంగా మారింది. స్థానిక కథలకు గ్లోబల్ అప్పీల్ ఉంటుందని రానా ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు. కొరియన్ సినిమాల తరహాలో భారతీయ దర్శకులు కూడా తమ సంస్కృతిని ప్రతిబింబించేలా అత్యుత్తమ సినిమాటిక్ లాంగ్వేజ్‌ను ఉపయోగించాలని రానా పిలుపునిచ్చారు. సినిమాలు కేవలం వినోదానికే పరిమితం కాకుండా చరిత్రను కూడా ప్రతిబింబిస్తాయని మన స్థానిక కథల్లో ఉండే మానవీయ కోణమే ప్రపంచ ప్రేక్షకులను ఆకట్టుకుంటుందని రానా వివరించారు.

Printed, Polished, Owned by BESTHA SHIVA RAMUDU & Printed at RADHIKA OFFCE PRINTERS.Near D.No. 14-784, RAJ TOWERS, KAMALANAGAR, ANANTAPUR.A.P. APTEL2023/88704 & Published at D.No.4-458, PAIGEAR, NANDAVARAM, V&P. KURNOOLD.T. (A.P)-518343. CELL:9494741301.